APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 08 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 68 | పేజీలు : 12 | వెల : 5/-



అమెరికా వీసాకు షుగర్! 2 లో..



భరతజాతి భావజాలమే

## వందేమాతరం!

- జాతీయ గేయం ఉత్సవాల్లో ప్రధాని మోదీ
- స్మారకోత్సవాలను ప్రారంభించిన ప్రధానమంత్రి



**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**
వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణ నిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి

మిగతా 2వ పేజీలో..

# భట్టె వట్టె మంత్రే!





- డిప్యూటీ సీఎం పదవికి అధిష్టానం మంగళం
- ఉప ముఖ్యమంత్రిగా పీసీసీ చీఫ్‌కు అవకాశం
- ఇద్దరు, ముగ్గురు మంత్రులకు షాకివ్వనున్న పార్టీ
- అధిష్టానం సరికొత్త వ్యూహం అమలుకు కసరత్తు?
- పనితీరు సరిగా లేని మంత్రులకు చెక్ పెట్టనున్న కాంగ్రెస్
- బీసీలను ఆకట్టుకునేలా రిజర్వేషన్ల పెంపునకు యత్నాలు?

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**
త్వరలో కేబినెట్లో కీలక మార్పులు జరగనున్నాయని తెలుస్తోంది. ప్రమాదంలో పలువురు కీలక మంత్రుల పదవులు ఉన్నట్లుగా సమాచారం. పనితీరు సరిగా లేని మంత్రులను అధిష్టానం తొలగించనుందని తెలుస్తోంది. ఇప్పటికే మంత్రుల పనితీరు నివేదిక హైకమాండ్కు చేరిందని పొలిటికల్ సర్కిల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. నివేదికపై త్వరలో అధిష్టానం రివ్యూ చేయనుందని, రివ్యూ మీటింగ్ లోపు పనితీరు మార్చుకోకుంటే వేటు తప్పదన్న హెచ్చరికలు జారీ చేసిందట. మరోవైపు కేబినెట్లో బెర్తు కోసం సీనియర్ల లాబీయింగ్ చేస్తున్నారట. బీసీ కోటాలో మంత్రి పదవి కోసం మధుయాష్కి, అంజన్ కుమార్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య ప్రయత్నాలు చేస్తున్నారట. ఎస్టీ కోటాలో ఎమ్మెల్యేలు బాలు నాయక్, రామచంద్రనాయక్ ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది.

**కాంగ్రెస్ అధిష్టానం సరికొత్త వ్యూహం?**
ఇక బీసీ వర్గాన్ని సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సరికొత్త వ్యూహాన్ని అమలు చేయాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వంలో త్వరలోనే మరో ఉప ముఖ్యమంత్రిని నియమించే ఆలోచనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కాకుండా,రెండో ఉప ముఖ్యమంత్రిగా ఒక బీసీ నేతకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం.లోక్ సభ ఎన్నికల్లో బీసీ వర్గం నుండి ఆశించిన స్థాయిలో మద్దతు లభించకపోవడం, అలాగే రాష్ట్రంలో బీసీ జనాభా అధికంగా ఉండటం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**కేబినెట్‌లోకి పీసీసీ చీఫ్?**
ప్రస్తుతం పీసీసీ చీఫ్ గా ఉన్న మహేష్ గౌడ్ ను కేబినెట్ లోకి తీసుకొని మరో బీసీ నేతను పీసీసీ చీఫ్ గా చేయాలనే ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. అందులో ప్రముఖంగా పొన్నం ప్రభాకర్ పేరు జోరుగా వినిపిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత మంత్రుల శాఖల్లో మార్పులు ఖాయం అన్న టాక్ జోరుగా నడుస్తోంది. మహేశ్ గౌడ్ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత

మిగతా 2వ పేజీలో..



# కాలేజీలకు బేఫీకర్!

- సఫలమైన చర్చలతో తెరుచుకోనున్న కళాశాలలు
- రూ.600 కోట్లు విడుదలకు ప్రభుత్వం ప్రకటన
- ఫీజు రియింబర్స్‌మెంట్‌పై కమిటీ ఏర్పాటు
- వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. శుక్రవారం హైదరాబాద్‌లో ఈ అంశంపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చలు జరిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రైవేట్ కాళాశాలల యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. 8న రెండో శనివారం కావడంతో సోమవారం నుంచి ప్రైవేట్ కళాశాలు తెరుచుకోనున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమాట్లా డుతూ.. కళాశాలలు అడిగిన రూ. 1,500 కోట్లలో రూ. 600 కోట్లు ఇప్పటికే విడుదల చేశామని గుర్తు చేశారు. మరో రూ. 600కోట్లు వెంటనే విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు.మిగిలిన రూ. 300 కోట్లు త్వరలో క్లియర్ చేస్తామని చెప్పారు. అయితే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ కమిటీలో ఉన్నతాధి కారులు, కళాశాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు.



### తమాషాలు చేస్తే తాట తీస్తం

- ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకుకు సీఎం రేవంత్ వార్నింగ్
- వచ్చే ఏడాది డొనేషన్లు ఎలా తీసుకుంటారో చూస్తానని హెచ్చరిక
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపు

2 లో..

**కమిటీ స్వరూపం ఇది..**
తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఉన్నతవిద్యను మరింతగా మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఫీజు

మిగతా 2వ పేజీలో..



### పబ్లిక్ ప్లేసుల్లో కుక్కలు కనపడొద్దు

- షెల్టర్లకు తరలించాలన్న సర్వోన్నత న్యాయస్థానం
- బస్టాండ్, రైల్వే స్టేషన్లు, స్కూళ్ల వద్ద వీధికుక్కలను నివారించాలని ఆదేశం
- తరచూ తనిఖీలు చేపట్టాలన్న సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**
వీధి కుక్కల సమస్యపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యాసంస్థలు, బస్సు, రైల్వే స్టేషన్లు, క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాలు సహా పబ్లిక్ ప్రదేశాల నుంచి వీధికుక్కలను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. వాటిని షెల్టర్లకు తరలించాలని సూచించింది. న్యాయమూ ర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా, ఎన్.వి. అంజరియాలతో కూడిన ధర్మాసనం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ మేరకు

మిగతా 2వ పేజీలో..

# పోలింగ్‌కు ముందే చేతులెత్తేసిన రేవంత్!

- ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేత కేటీఆర్ కౌంటర్
- దమ్ముంటే ఇప్పటివరకు చేసిందేమిటో చెప్పాలని సవాల్
- అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపాటు
- ఎన్నికలు జరగకముందే ఓటమి అంగీకరించాడని ఎద్దేవా
- కారు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలివి
- బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఓటర్లకు కేటీఆర్ పిలుపు



**హైదరాబాద్ - నీలగిరివార్త :**
రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన 24 నెలల పరిపాలన చూపించి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజల తీర్పు కోరాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. తాను చేసింది ఏమీ లేకపోవడంతోనే రేవంత్ రెడ్డి అటెన్షన్ డైవర్షన్ ప్రయత్నాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పోలింగ్ కంటే ముందే రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారని అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలు తన ప్రభుత్వానికి పరిపాలనకు తనకు రెఫరెండం కాదని చెప్పారని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి తన పరిపాలన పైన నమ్మకం లేకనే ప్రజల్లో నెలకొన్న తీవ్రమైన వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని జూబ్లీహిల్స్ ఎన్నిక రెఫరెండం కాదు అని చెప్పారని కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం అన్నమాట స్పష్టమైనది అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావునగర్‌లో నిర్వహించిన రోడ్డు షోలో కేటీఆర్ ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 24 నెలల కాలంలో చేసింది చెప్పుకోవడానికి ఏంలేకపోవడంతోనే పాత కాలం కథలు చెబుతున్నారనికేటీఆర్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే తన 24 నెలల పాలన కాలంలో చేసిన అభివృద్ధిని చూపించి సంక్షేమ పథకాల అమలు చూపించి ఓట్లు అడగాలని కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్స రాల కాలంలో అన్ని రంగాల్లో ప్రజ లకు కష్టాలు తప్పడం లేదు అని, సబ్బండ వర్గాలను ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేశారన్నారు. రెండు సంవత్సరాల పరిపాలనలో మోసం చేసిన విద్యార్థులు యువకులు రైతన్నలు పారిశ్రామిక వేత్తలకు చేసిన మోసాన్ని చూసినందుకు రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్‌కు ఓటు వేయాలా అని కేటీఆర్ ప్రశ్నించారు. రెండు సంవత్సరాల కాలంలో

మిగతా 2వ పేజీలో..

# ఓటమి భయంతో రేవంత్ సర్కారు కుట్రలు

- జూబ్లీహిల్స్‌తో సంబంధం లేని బీఆర్ఎస్ నేతల ఇంట్లో సోదాలు!
- పార్టీ నేతలు ప్రచారంలో పాల్గొనకుండా పోలీస్ చర్యలు

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు తెరలేపింది. ఇప్పటికే అన్ని సర్వేలు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయమని స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్‌లో తమకు ఓటమి తప్పదనే భయంతో రేవంత్ సర్కారుకు బీఆర్ఎస్ నేతల ఇండ్లపై దాడులకు దిగుతున్నది. పార్టీ నేతలు ప్రచారంలో పాల్గొనకుండా కట్టడి చేసేందుకు పోలీసులు, అధికారులను ప్రయోగిస్తున్నది



రేవంత్ ప్రభుత్వం. ఇందులోనే భాగంగా బీఆర్ఎస్ నేతల ఇండ్లపై ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో సోదాలు చేయించింది. మోతీనగర్ పరిధిలోని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఇంట్లో, కూకట్‌పల్లి బీఎస్పీ కాలనీలో ఉన్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు ఇంట్లో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే నరకమే!

- బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తీవ్ర విమర్శలు
- వికాసానికి, విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి
- రేవంత్ రెడ్డి పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదు
- ఓట్లు వేయకుంటే పథకాలు రద్దు చేస్తామని బ్లాక్‌మెయిలింగ్
- కంటోన్మెంట్‌లో 6 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఏమయ్యాయో?



**(ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త)**
సినిమా హీరోలను జైలులో పెట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు సినీ పరిశ్రమలోని కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే, రాష్ట్ర ప్రజలు మూడేళ్ల పాటు నరకయాతన అనుభవించక తప్పదని హరీశ్ రావు హెచ్చరించారు వికాసానికి, విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు తమకు ఏది కావాలో తేల్చుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని, కాంగ్రెస్ పాలనలో కేవలం నలుగురు సోదరులు మాత్రమే సంతోషంగా ఉన్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను రేవంత్ రెడ్డి విస్మరించారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఆగిపోతాయని, పెన్షన్ పెరగదని ప్రజలను బ్లాక్‌మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. కంటోన్మెంట్‌లో 6 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఏమయ్యాయో? ప్రభుత్వం చెప్పాలని

మిగతా 2వ పేజీలో..



# తమాషాలు చేస్తే తాట తీస్తం

- ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు సీఎం రేవంత్ వార్నింగ్
- వచ్చే ఏడాది డొనేషన్లు ఎలా తీసుకుంటారో చూస్తానని హెచ్చరిక
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపు

**(ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త)**

తమాషాలు చేస్తే తాట తీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయివేట్ కళాశాలలకు వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రయివేటు కాలేజిలపై మండి పడ్డారు. విడతల వారిగా నిధులు విడుదల చేస్తాం. నిధుల కోసం కాలేజీలను మూసివేస్తామనే పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తే సహించేది లేదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. విద్యను వ్యాపారం చేస్తే సహించేది లేదని , ఏ రాజకీయ పార్టీతో అంటకాగుతున్నారో తనకు తెలుసన్నారు. వచ్చే సంవత్సరం డొనేషన్లు ఎలా తీసుకుంటారో చూస్తానని వార్నింగ్ ఇచ్చారు. అధికంగా ఫీజులు వసూలు చేయకుండా ఉంటారా అని ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలపై సిఎం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తర్వాత జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక గురించి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ఎన్నో ప్రాజెక్టులు వచ్చిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత హైదరాబాద్ గ్రోత్ ఇంజిన్ లా మారిందని రేవంత్ అన్నారు. వాస్తు కోసం సచివాలయాన్ని కూల్చేసిన ఘనత కేసీఆర్ కు మాత్రమే దక్కిందన్నారు. మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పగిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వ తెలంగాణను సర్వనాశనం చేసిందన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల భారీ ఆపరేషన్

**హైదరాబాద్- నీలగిరివార్త :** సైబర్ నేరగాళ్ల ఆగడాలను అరికట్టేందుకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. అక్టోబర్ నెలలో 196 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి.. 55 మందిని అరెస్టు చేశారు. బాధితులకు రూ.62.34 లక్షలు అప్పగించారు. సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాల్లో రూ.107 కోట్ల లావాదేవీలు గుర్తించారు. వివిధ కేసుల్లో 8 రాష్ట్రాలకు చెందిన 55 మంది సైబర్ మోసగాళ్లను అరెస్టు చేసినట్లు శుక్రవారం పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. చైనా పౌరుల ద్వారా డిజిటల్ అరెస్టు స్కామ్ చేస్తున్నట్లు గుర్తించారు. 62 ఏళ్ల వృద్ధుడి నుంచి రూ.1.07 కోట్లు దోచుకున్న ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు గత నెలలో అరెస్టు చేశారు. అదృశ్యమైన ఫోన్ ద్వారా ముగ్గురు నిందితులు రూ.1.95 లక్షలు దోచుకోగా వారిని కూడా అరెస్టు చేశారు. ఏపీలో ఫేక్ ట్రేడింగ్ యాప్‌తో రూ.24.17 లక్షలు మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు. ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ అరెస్టు, సోషల్ మీడియా ఫ్రాడ్‌ల ద్వారా 33 సైబర్ మోసాలు జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి 31 సెల్‌ఫోన్లు, 14 చెక్‌బుక్‌లు, 9 డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

# బిఆర్ఎస్ నేతల ఇళ్లలో సోదాలు

## ఎన్నికల సమయంలో కామన్ అన్న పొన్నం

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్‌లో భారత రాష్ట్ర సమితి నేతల ఇళ్లలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ సోదాలు చేపట్టింది. ఈ అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఎన్నికల సమయంలో సోదాలు సహజమని.. ఎవరి ఇంట్లో అయినా అధికారులు తనిఖీలు చేస్తారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ పనిచేస్తుందని తెలిపారు. ఎవరిపైనైనా ఫిర్యాదులు వస్తే సోదాలు చేయడం ఎన్నికల సంఘం హక్కు అని తెలిపారు. ప్రతిదాన్ని రాజకీయం చేయడం గులాబీ పార్టీ నేతలకు అలవాటైందని విమర్శించారు. ఇక జూబ్లీహిల్స్‌లో 10 వేల ఓట్లు కూడా భాజపాకు రావని పొన్నం ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి నియోజకవర్గంలోనే ఆ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో భాజపా-భారత రాష్ట్ర సమితి లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ధ్వజమెత్తారు.

# కాలిన గాయాలతో చిన్నారి మృతి

**హైదరాబాద్- నీలగిరివార్త :** దీపం అంటుకొని తీవ్ర గాయాలపాలైన ఏడేళ్ల చిన్నారి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషాద ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం మున్సిపాలిటీ ఆర్.ఎల్. నగర్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులతో నాగారం మున్సిపాలిటీలోని ఆర్.ఎల్. నగర్ లో నివాసముంటున్నారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఇంట్లో దీపాలు వెలిగించారు. అయితే మధుసూదన్ రెడ్డి కుమార్తె సాయి నేహా రెడ్డి(7)కి ఇంట్లో ప్రమాదవశాత్తు దుస్తులకు దీపం అంటుకోవడంతో కేకలు వేసింది. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే సైనిక్ పురిలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా వైద్యుల సూచన మేరకు ఖార్కానాలోని రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా 90 శాతం శరీరం కాలిపోవడంతో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# అమెరికా వీసాకు షుగర్!

- చక్కెర వ్యాధిగ్రస్తులకు చుక్కెదురు
- ఒబెసిటీ ఉన్నా వీసా తిరస్కరణ
- తాజాగా ప్రతిపాదనలు తెస్తున్న అమెరికా
- అంతర్జాతీయ మీడియా కథనాలు



**వాషింగ్టన్ :** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసదారులపై,వారికిచ్చే వీసాలపై కఠిన నిబంధనలు అమలు చేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో నిబంధనను తీసుకొచ్చారు. డయాబెటిస్, ఒబెసిటీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి వీసాలను తిరస్కరించాలనే కొత్త నిబంధనలను రూపొందించారు. ఈ మేరకు అమెరికా ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు అగ్రరాజ్య విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాధారణంగా అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆరోగ్య స్థితిని ఇమిగ్రేషన్ అధికారులు పరిశీలిస్తారు. టీబీ వంటి అంటు వ్యాధులు ఉన్నాయో లేదో స్క్రీనింగ్ చేస్తారు. ఈ నిబంధనలను తాజాగా సవరించారు. మరిన్ని వ్యాధులను ఈ జాబితాలో చేరుస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. అంటే.. ఇకపై వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వలసదారుల మెడికల్ హిస్టరీపై అధికారులు మరింత దృష్టి సారించ నున్నారు. వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతుంటే తిరస్కరించాలన ఇనిర్ణయించారు. హృద్రోగ సమస్యలు, శ్వాస సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, డయాబెటిస్, జీవక్రియ, నాడీ సంబంధిత వ్యాధులు, మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారిని సంరక్షించాలంటే లక్షల డాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇక, ఒబెసిటీ కారణంగా ఆస్తమా, స్లీప్ అప్నియా, హై బీపీ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి వ్యాధిగ్రస్తులకు సుదీర్ఘ వైద్య సంరక్షణ అవసరం. ఆర్థిక భారం కూడా ఎక్కువే. అందుకే వలసదారుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి వారు ప్రభుత్వ వనరులపై ఆధారపడుతారో లేదో గుర్తించాలి. ఒకవేళ అలాంటి వారైతే అమెరికాలోకి ప్రవేశాన్ని తిరస్కరించాలని ఆ మార్గదర్శకాల్లో వెల్లడించారు. అయితే, ఈ వార్తలపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించలేదు. దీంతో ఈ రూల్స్ అమల్లోకి వచ్చాయా లేదా అన్న దానిపై స్పష్టత లేదు.

# జూబ్లీహిల్స్‌లో ముమ్మర తనిఖీలు

## మద్యం, డబ్బు స్వాధీనం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీగా నగదు, మద్యం పట్టుబడుతోంది. నవంబర్ 7 ఉదయం వరకు రూ. 3.3 కోట్ల నగదు ..701 లీటర్ల మద్యం సీజ్ చేశారు అధికారులు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ.4 లక్షల 74 వేల 322. 2 కిలోలకు పైగా గంజాయి . 0.11 గ్రాముల ఓఆఓంతో సహా మాదకద్రవ్యాలను కూడా ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. వీటి విలువ రూ.లక్షా 97 వేల 600 ఉంటుందని అధికారులు వెల్లడించారు నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలో భాగంగా 24 కేసులు నమోదయ్యాయి. వీటిలో 15 ఎన్నికల సంబంధిత హింసకు సంబంధించినవి, ఏడు అనుమతి లేకుండా సమావేశాలు , ప్రసంగాలకు సంబంధించినవి. రెండు ఓటర్లను ఆకర్షించే ఉద్దేశ్యంతో నగదు, సరకుల పంపిణీకి సంబంధించినవి. నియోజకవర్గంలో 45 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 45 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేశారు . ఈ బృందాల వాహనాలకు జీపీఎస్, పీటీజెడ్ కెమెరాలను అమర్చి, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి 24గంటలు పర్యవేక్షిస్తున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థి



లంకల దీపక్ రెడ్డి మధ్యే ప్రధాన పోటీ ఉండనుంది. సిట్టింగ్ సీటు దక్కించుకోవాలని బీఆర్ఎస్, జూబ్లీహిల్స్ లో గెలవాలని అధికార పార్టీ, సత్తా చాటాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్ .. 14న కౌంటింగ్ జరగనుంది. జూబ్లీహిల్స్ లో మొత్తం 4,లక్షల 13వందల 65 ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు - 2 లక్షల8 వేల 561.. లక్షా 92వేల779 మహిళల ఓట్లు,25 ఇతరుల ఓట్లు ఉన్నాయి .నియోజకవర్గంలోని మొత్తం 407 పోలింగ్ కేంద్రాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా, వీటిలో 54 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. పోలింగ్ రోజున ఈ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# పోలింగ్‌కు ముందే చేతులెత్తేసిన రేవంత్!

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ నగరాన్ని అధఃపాతాళానికి తీసుకువెళ్లినందుకు నగర ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయాలా అని కేటీఆర్ ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో గెలిస్తే అభివృద్ధి చేస్తామంటూ కాంగ్రెస్ చెబుతున్న అబద్ధాలపైన కేటీఆర్ మండిపడ్డారు. గతంలో ఇవే మాటలు చెప్పి కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఒక్క రూపాయి అభివృద్ధి పని కూడా చేయలేదని కేటీఆర్ గుర్తు చేశారు. కేవలం పేదలను లక్ష్యంగా చేసుకుంటూ వారి ఇళ్లను కూలగొడుతున్న హైడ్రా బుల్డోజర్ పేద వాళ్ళ ఇంటికి బస్తీల జోలికి రావద్దు అంటే 11వ తేదీన జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా మంత్రులు అక్రమంగా నిర్మాణం చేసుకున్న ఫామ్ హౌస్లను ఇళ్లను కేటీఆర్ తన రోడ్డు షోలో అందరికీ అర్థం అయ్యేలా ఎల్ఈడి స్క్రీన్ లపై చూపించారు. హైడ్రా గురించి గొప్పగా చెప్పుకున్న రేవంత్ రెడ్డికి దమ్ముంటే సిగ్గు ఉంటే తన మంత్రుల అడ్డగోలుగా అక్రమంగా కట్టుకున్న ఈ నిర్మాణాలను తొలగించాలని కేటీఆర్ సవాలు చేశారు. హైడ్రా వలన ఒక్కరికి కూడా లాభం జరగలేదని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి నిజాయితీ లేని మాటలు మాట్లాడుతున్నారని.. నేతి బీరకాయలో నెయ్యి అంతా నిజాయితీ రేవంత్ రెడ్డి మాటల్లో ఉంటాయని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చే తీర్పుతో తెలంగాణ ప్రజలందరికీ హామీలు అమలు కావాలని ఆ దిశగా కాంగ్రెస్‌ను ఓడించి ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

# బస్సు ప్రమాద బాధితులకు కోటి పరిహారం

## ప్రమాద బాధితులకు కవిత పరామర్శ



**రంగారెడ్డి- నీలగిరివార్త :** చేవెళ్ల బస్సు ప్రమాద సంఘటనలో మరణించిన 19 మందికి ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 7న వికారాబాద్ జిల్లా యాలాల మండలము ప్యార్కంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన ముగ్గురు అక్కచెల్లెళ్ల కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ చేవెళ్ల బస్సు ప్రమాదం జరగడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ప్రమాదం జరిగిన తర్వాత రోడ్లు మరమ్మత్తులు చేయడమేంటని ప్రశ్నించారు. ముందే ఈ రోడ్డు మరమ్మత్తు చేపట్టితే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, 19 మంది కుటుంబాలు రోడ్డున పడేవి కావన్నారు బాధితులను పట్టించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తాను వారికి అండగా నిలుస్తానని చెప్పారు. నవంబర్ 3న చేవెళ్ల సమీపంలోని మిర్జాగూడ దగ్గర టిప్పర్ లారీ బస్సును ఢీ కొట్టడంతో 19 మంది చనిపోయిన సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. 5లక్షలు,ఆర్టీసీ నుంచి రూ.2లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం కూడా పీఎంఎన్ఆర్ నుంచి 2 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# 15కల్లా బిల్లులు ఇవ్వండి!

**వరంగల్ - నీలగిరివార్త:**

వరంగల్ మహానగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల బిల్లులను ఈ నెల 15వ తేదీలోగా చెల్లించాలని జీడబ్ల్యూఎంసీ పరిధిలోని కాంట్రాక్టర్లు బల్దియా కమిషనర్ చాహత్‌బాజ్‌పాయ్‌ను కోరారు. ఈ మేరకు ఆమెకు వినతిపత్రం సమర్పించారు. 15వ తేదీలోగా బిల్లులు చెల్లించుకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని వినతిపత్రంలో హెచ్చరించారు. నాలుగు దశాబ్దాలుగా నగరాభివృద్ధిలో సుమారు 400 మంది చిన్న, మధ్య తరగతి కాంట్రాక్టర్లు పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. తద్వారా 10వేల మంది లేబర్ కుటుంబాలకు జీవనోపాధి కలుగుతున్నదని పేర్కొన్నారు. ఎనిమిది నెలలుగా తాము చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని వాపోయారు. బిల్లులు రాకపోవడంతో తామే కాకుండా తమ వద్ద పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని తక్షణమే బిల్లులు చెల్లించేందుకు చొరవ చూపాలని కమిషనర్‌ను కోరారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే నరకమే!

మొదటిపేజీ తరువాయి..

హరీశ్ రావు నిలదీశారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని విమర్శించారు. రెండేళ్లుగా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వని కాంగ్రెస్, జూబ్లీహిల్స్ ఎన్నికలు వచ్చాయని ఇప్పుడిచ్చిందని ఆరోపించారు. పీజేఆర్ మీద అభిమానం ఉంటే 2023లో పీజేఆర్ కుమారుడికి టిక్కెట్ ఎందుకు ఇవ్వ లేదో? చెప్పాలని ప్రశ్నించారు.

# పబ్లిక్ ప్లేసుల్లో కుక్కలు కనపడొద్దు

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు వాటిని పట్టుకున్న తర్వాత తిరిగి అదే ప్రదేశాల్లో వదలకూడదని స్పష్టం చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, క్రీడా ప్రాంగణాలను గుర్తించాలని ధర్మాసనం సూచించింది. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు సహా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాల్లోకి వీధి కుక్కలు ప్రవేశించకుండా నిరోధించేలా చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించింది.




## భరతజాతి భావజాలమే

# వందేమాతరం!

మొదటిపేజీ తరువాయి..

తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోడీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారత దేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని నిర్ణయించింది.

# భట్టి వట్టి మంత్రే!

మొదటిపేజీ తరువాయి..

సన్నిహితులుగా ఉండటం, యువ నేతగా బీసీ వర్గంలో మంచి పట్టు ఉండటం ఆయనకు అనుకూలంగా ఉంది.

**బీసీలను ఆకట్టుకునే ప్రయత్నాలు?**

బీసీలను ఆకట్టుకోవడానికి ఇప్పటికే కాంగ్రెస్ సర్కార్ రిజర్వేషన్ల పెంపునకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇప్పుడది కోర్టుల్లో పెండింగ్లో ఉంది. కొత్త రిజర్వేషన్ల ఆధారంగానే స్థానికసంస్థల ఎన్నికలకు వెళ్లాలని భావించినప్పటికీ న్యాయపరమైన చిక్కులు, కేంద్రం మోకాలు అడ్డేయడంతో వీలు కాలేదు. దీంతో ప్లాన్ బీలో భాగంగా బీసీ నేతకు డిప్యూటీ సీఎం బాధ్యతను అప్పగించాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తుందట. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి తెలంగాణలో అమలు చేసిన విధానాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేసుకొనేలా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఇలా అన్ని జాతీయ స్థాయిలో చేసే రాజకీయాలకు తెలంగాణను ఒక మోడల్ గా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది.

# కాలేజీలకు బేఫికర్!

మొదటిపేజీ తరువాయి..

రీయింబర్స్‌మెంట్ పథకానికి సంబంధించి విధివిధానాలు, ట్రస్టు బ్యాంకు ద్వారా నిర్వహణ, నిధుల సేకరణకు అవసరమైన సిఫార్సులను చేయనుంది. సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి వైస్ చైర్మన్‌గా వ్యవహరించనున్న ఈ కమిటీలో విద్యాశాఖ, ఎస్సీ అభివృద్ధి, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, మైనారిటీ సంక్షేమ శాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యామండలి చైర్మన్‌తోపాటు ప్రొఫెసర్ కంచ ఐలయ్య, ప్రొఫెసర్ కోదండరాం, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య నుంచి ముగ్గురు ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు. వీరితో పాటు కమిటీ చైర్మన్ నిర్ణయించే మరో వ్యక్తి కూడా సభ్యుడిగా ఉంటారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శనివారం
08.11.2025

# బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ విడుదల చేసిన డాక్టర్ కృష్ణమూర్తి

**సంగారెడ్డి, నవంబర్ 07 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆధ్వర్యంలో నవంబర్ 10,11తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించబోయే బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం చేయాలని హోప్ న్యూరో హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన టోర్నమెంట్‌కి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పుతాయి, మానసిక ఉల్లాసం కలిగిస్తాయి, ఆరోగ్యకరమైన జీవనానికి దారి చూపుతాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాధాన్యంతో ఉండాలి. ఆటల ద్వారా పిల్లల్లో టీమ్ స్పిరిట్ పెరుగుతుంది, ఓటమిని సహజంగా అంగీకరించే ధైర్యం వస్తుంది, అని అన్నారు. ఈ తరహా టోర్నమెంట్‌లు పిల్లల్లో మానసిక ధైర్యం, శారీరక దృఢత్వం, పరస్పర సహకార భావాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. భవిష్యత్ నాయకులు, క్రీడాకారులు ఈ చిన్న వయసులోనే పునాది వేస్తారు అన్నారు. ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ ఈ టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని డాక్టర్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ, జిల్లా అధ్యక్షుడు చింతల సాయి కుమార్, ఎస్.సి.ఎస్.టి. అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాషాపగా ఇమ్మయ్య, ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# జెడ్పీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య

## పారిశుద్ధ్య లోపాలపై ఆగ్రహం

## ప్రధానోపాధ్యాయురాలిపై సస్పెన్షన్ ఆదేశం

**సంగారెడ్డి, నవంబర్ 7 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ్య లోపాలు, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సక్రమంగా అమలు కాకపోవడంపై జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, మరుగుదొడ్లు, మూత్రశాలలు పరిశీలించి అపరిశుభ్రతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా నిర్లక్ష్యంపై ఆగ్రహంతో వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లును ఆదేశించారు.అదే విధంగా, పాఠశాలలో ఉన్న ప్రస్తుత శానిటేషన్ సిబ్బందిని తొలగించి కొత్త సిబ్బందిని నియమించాలన్నారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. తరువాత తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో మాట్లాడి, వారి విద్యా పరిస్థితిని తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో శాతశాతం ఉత్తీర్ణులు కావడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు కావాలని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో వ్యవహరించి పాఠశాల ప్రతిష్ఠను పెంచాలని ఆమె ఆదేశించారు.



# వందేమాతరం గీతం దేశ ఐక్యతకు ప్రతీక

## ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, నవంబర్ 7 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

దేశప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులకు అజరామరమైన స్ఫూర్తి నినాదంగా నిలిచిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అన్నారు. వందే మాతరం జాతీయ గీతం 150వ వసంతం పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బందితో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వందే మాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి బలమైన ప్రేరణగా నిలిచిందని, మాతృభూమి పట్ల భక్తి, గౌరవాన్ని ప్రతిబింబించే ఈ గీతం ప్రతి భారతీయుడి హృదయంలో దేశభక్తి జ్వాలను రగిలిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు వందేమాతరం 150వ వార్షికోత్సవాలను స్మారకంగా నిర్వహించాలని నిర్ణయించిందని ఆయన వివరించారు. 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం 1905లో బెంగాల్ విభజన సమయంలో బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి ప్రేరణగా మారిందని, బాల గంగాధర తిలక్, లాలా లజపతరాయ్, అరవిందఘోష్, బిపిన్ చంద్ర పాల్ వంటి నేతలు దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం తర్వాత 1950 జనవరి 24న రాజ్యాంగ సభ వందే మాతరం ను జాతీయ గీతంగా గుర్తించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్లు రమేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావు, ఆర్ఐలు రామారావు, రాజశేఖర్ రెడ్డి, డానియేల్, శ్రీనివాస్ రావు, సూపరిడెంట్లు అశోక్, మెహనప్ప, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వందేమాతర గీతం 150 వసంతాల వేడుక

## నాటి స్వాతంత్ర పోరాటంలో వందేమాతర గీతం దేశ ప్రజల ఐక్యతను చాటి చెప్పింది తహసిల్దార్ వి సరిత"ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ "

**మునగాల, ప్రతినిధి నీలగిరి వార్త: నవంబర్ 7**

మునగాల:వందేమాతరం గీతం 150 వసంతాల వేడుకల్ని శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మరియు తహసిల్దార్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహిం చారు, దేశస్వాతంత్రోద్యమానికి ఉత్తేజా న్నిచ్చి, కోట్లాదిమంది భారతీయులలో దేశ భక్తిని రగిలించిన వందేమాతరం గీతం రచించబడి నేటికీ150 వసంతాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న రహదారిపై మరియు ఎమ్మార్వో కార్యాలయం నందు సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈకార్య క్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పాల్గొని మాట్లాడుతూ, నాటి స్వాతంత్ర పోరాటంలో వందేమాతర గీతం దేశ ప్రజల ఐక్యతను చాటి చెప్పిందన్నారు,నేడు 150వ వసంతోత్సవం సందర్భంగా మండల ఓంలోనిఅన్ని గ్రామాలలో పంచాయితీ కార్య దర్శులు ఆధ్వర్యంలోగ్రామ ప్రజల సమక్షంలో వందేమాతర గీతం ఆలాపన చేసి వేడుకలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు, అదేవిధంగా ఎమ్మార్వో కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్వో సరిత వందేమాతర గీతం విశిష్టతను తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీఓ నరేష్, ఏపీఓ శైలజ, మోడల్ స్కూల్ , కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయి బృందం, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# నిర్మల, జగ్గారెడ్డి చొరవతో రాజంపేటఈద్గా రహదారి అభివృద్ధికి రూ.2 కోట్లు

## ఫిల్టర్ బెడ్‌లో సదుపాయాల మెరుగుదలకు

## హెచ్ఎండిఏ నిధుల మంజూరు

**సంగారెడ్డి, నవంబర్ 7 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

రాజంపేట నుండి ఈద్గా వరకు సీసీ రోడ్ నిర్మాణం, ఫిల్టర్ బెడ్‌లో అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల నిధులు విడుదలయ్యాయి. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. రాజంపేట చౌరస్తా నుండి ఫిల్టర్ బెడ్ మీదుగా ఈద్గా వరకు సీసీ రోడ్ నిర్మాణానికి అనుమతులు లభించాయి. ఫిల్టర్ బెడ్‌లో కంపౌండ్ వాల్, సిసి వేదికలు, వాచ్‌మెన్ గది, లైటింగ్ వంటి సదుపాయాల ఏర్పాటుకు కూడా నిధులు కేటాయించారు. ఇటీవల జగ్గారెడ్డి ఫిల్టర్ బెడ్ వద్ద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు రహదారి దయనీయ పరిస్థితిని, వర్షకాలంలో బురద సమస్యలను వివరించారు. వాచ్‌మెన్ గది, సీసీ వేదికల లేమితో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిబ్బంది తెలియజేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా జగ్గారెడ్డి అధికారులను ఆదేశించగా, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలతో కలిసి ప్రతిపాదనలు సిద్ధం చేసి హెచ్ఎండిఏ కి పంపించారు. ఈ వినతిపై అధికారులు రూ.2 కోట్ల నిధులను ఆమోదించారు. సంబంధిత శాఖలు త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.



# ఇసోజిపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సంగారెడ్డి, నవంబర్ 7 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా,పుల్కల్ మండలం ఇసోజిపేట గ్రామంలో డీ.సీ.ఎం.ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మాజీ ఎంపీటీసీ నాయకుని రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన ధరలు అందించడమే కొనుగోలు కేంద్రాల ఉద్దేశమని అన్నారు. గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,389, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,369 ధర నిర్ణయించబడిందని తెలిపారు. సన్నవడ్లకు అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందజేయనున్నట్లు చెప్పారు. తూకం వేసిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని రవికుమార్ తెలిపారు. సెంటర్ నిర్వాహకులు ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా నిబద్ధతతో పని చేయాలని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులందరినీ కలుపుకొని, పారదర్శకంగా కొనుగోలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చర్ల దశరథ్ రెడ్డి, నాయకుని సుఖేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు శివనుల్లా, గణపతి, దూదేకుల షాన్ పాషా, నారాయణ మంగలి రాజు, నీరుడు కృష్ణ, నాయకుని మధుసూదన్, చర్ల మేఘారెడ్డి, గౌండ్ల కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మత భావాల సమన్వయానికి ప్రతీక జగ్గారెడ్డి విశ్వ మానవతా దృక్పథం

**సంగారెడ్డి, నవంబర్ 07 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**




మతం కాదు, మనసే మానవుని విలువను నిర్ణయిస్తుందనే స్ఫూర్తిదాయక సందేశాన్ని జగ్గారెడ్డి మరోసారి చాటారు. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న చిత్రాల్లో ఆయన నాలుగు మతాల చిహ్నాలతో హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవ రూపాల్లో దర్శనమిస్తూ, సమాజంలో సమానత్వం, సహన శక్తి, మానవతా బంధం అనే మహత్తర విలువలను ప్రతిబింబించారు. ప్రజల పట్ల మమకారం, ప్రతి మతం పట్ల గౌరవం, ప్రేమతో ఏకతా స్ఫూర్తి ఇవే జగ్గారెడ్డి తత్వం. ఆయన చిరునవ్వులో మతసామరస్యపు వెలుగు ప్రతిఫలిస్తోంది. ప్రతి మతంలో ఉన్న మంచితనం ఒకే దారిలో మనిషి మనసు లో కలుస్తుందని ఈ ఫోటోలు చెబుతున్నాయి. సోషల్ మీడియాలో ఆయన అభిమానులు వ్యాఖ్యానిస్తూ,ఇది జగ్గారెడ్డి కాదు, ఇది మన సమాజానికి అవసరమైన మనసు ప్రతిరూపం! ప్రతి మతాన్ని గౌరవిస్తూ, అందరినీ ప్రేమించే నిజమైన నాయకుడు! అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ దృశ్యం కేవలం ఒక ఫోటో కాదు అది మానవతా తత్వానికి ప్రతిబింబం, మనుషుల మధ్య ప్రేమ పూలదండ.

# వందేమాతరం గేయం దేశ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది

## విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాలాపన చేసిన కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, నవంబర్ 7 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

జాతీయ గీతం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండినదిగా ఉందని, భారతదేశం ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావనలను మనసులో స్థిరపరచుకోవాలని సూచించారు.
అలాగే పాఠశాలల్లో ప్రతిరోజూ వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశసేవా స్ఫూర్తి, దేశప్రేమ మరింత బలపడుతుందని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ గీతం దేశ చరిత్రలో విశేష ప్రాధాన్యత కలిగి ఉందని, ప్రతి పౌరుడు ఈ గీతంలోని ఆత్మను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దేశభక్తి గీతాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.



# నీలగిరివార్త సంపాదకీయం

## స్వాతంత్రోద్యమంలో ప్రేరణ మంత్రం వందేమాతరం !

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో వందేమాతరం తరవాత భారతదేశం నా మాతృభూమి..అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. వందేమాతరం చదివిన తరవాతనే పాఠశాల తరగతి గదులు ప్రారంభం అయ్యేవి. ఆనాటి నిబద్దత ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కనుమరుగయ్యింది. జగనణమన కూడా మనదేశ ఆత్మగా నిలిచింది. ఈ రెండు గీతాలకు భారతదేశంలో విడదీయరాని సంబంధం ఏర్పడింది. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గీతానికి 150 వత్సరాలు. నిత్యనూతనంగా ఇప్పటికీ వందేమాతరం మార్మోగు తోంది. దేశాన్ని కట్టిపడేసే ప్రార్థనాగీతంగా ఇది ఎంతో ప్రాచుర్యం కలిగించింది. స్వాతంత్ర్య ఉద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ గీతంగా భాసిల్లుతోంది. వందేమాతర గీతం తరవాతనే దేశవ్యాప్తంగా ఉత్తేజితం మొదలయ్యింది. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఇది ఎంతగానో తోడ్పడింది. ప్రజలను ఏకం చేయడంలో వందేమాతర గీతం నిప్పుకణికలా మండింది. ఎక్కడిక్కడ వందేమాతరం గీతాలాపనతో ప్రజలు ఉద్యమంలో దుమికారు. అందుకే ఆనాటి బ్రిటిష్ పాలకులు వందేమాతర గీతం పాడిన వారిపై దమనకాండకు తెగించారు. 1875లో కార్తిక శుక్ల నవమి, జగద్ధాత్రి పూజనాడు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతం...స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. భారతదేశ పురాతన సాంస్కృతిక మూలాలు ఈ గీతరచనకు ప్రేరణనిచ్చాయి. సర్వ మంగళ మాంగళ్యే శివే... అంటూ సాగే దేవీమాత స్తోత్రం వందేమాతరం గీతానికి ప్రేరణగా భావిస్తారు. అందుకే కొందరు దీనిని పాడడానికి ఇప్పటికీ ఇష్టపడరు. ఇది మనదేశ దౌరభాగ్యంగా చూడాలి. మతం ముసుగులో కొందరు దీనిని తృణీకరించినా అది ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఉత్తేజిత గీతంగా నిలిచింది. భారతదేశ చరిత్రలో మహోద్యమాలకు కళలూ పాటలూ అంతరాత్మగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతెందుకు తెలంగాణ ఉద్యమంలో పాటే పరవళ్లు తొక్కపోతే ఉద్యమమే లేదు. జాతి భావోద్వేగాలను వెన్నుతట్టి స్వాతంత్ర్య కాంక్ష అనే సమష్టి కార్యాచరణ కు పురిగొల్పడంలో వందేమాతరం గీతం కీలకభూమిక పోసించింది. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రత్యేకమైనదిగా వందేమాతరం గీతం నిలిచింది. ఈ అమర గీతం వెలువడి 150 సంవత్సరాలైనందున ఏడాదిపాటు దేశమంతటా ఉత్సవాలు నిర్వహించాలని కేంద్రం నిశ్చయించింది. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించడమే కాదు, సాంస్కృతిక జాతీయవాదానికి బీజం వేసింది. భారతదేశమంటే మట్టి కాదనీ... కర్తవ్యం, అంకితభావాలతో పునీతమైన పుణ్యతీర్థమనీ ప్రబోధించింది. మహర్షి అరవిందుడు వర్ణించినట్లు- బంకించంద్రుడు ఆధునిక భారత రుషి. ఆయన పదాలు జాతి ఆత్మను మళ్లీ మేల్కొలిపాయి. నిదురిస్తున్న జాతి తన ఆత్మబలాన్ని కనుగొనేలా జాగృతం చేయడంలో వందేమాతరం గీతం ప్రముఖ భూమిక పోషించదనడంలో సందేహం లేదు. బ్రిటిష్ పాలకుల ఇనుప ఉక్కు సంకెళ్ల కింద నలిగిపోతున్న తరుణంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీతమైంది. మన సంస్కృతి, నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తించే గానమైంది. అణువణువునా మాతృభూమిపై భక్తి, అనురక్తి ఉట్టిపడేలా మేల్కొలిపే రణనినాద గీతమైంది. వందేమాతరం భాషా ప్రాంతీయ భేదాలకు అతీతంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని జాగృతం చేసింది. బ్రిటిష్ వలస పాలకులపై ధిక్కార ప్రకటనగా ప్రజలు యావద్దేశంలో వందేమాతరం అంటూ నినదించారు. 1905లో బెంగాల్ విభజనపై నిరసన వెల్లువెత్తినప్పుడు వందేమాతరం అంతటా మార్మోగింది. దాంతో బ్రిటిష్ పాలకులు ఆ పాటను నిషేధించారు. కానీ, 1906 ఏప్రిల్ 14న బారిసాల్‌లో వేలమంది ఉద్యమకారులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వందేమాతరం అంటూ ఘోషించారు. లాఠీ దెబ్బలకు రక్తమోడుతున్నా లెక్కచేయకుండా స్త్రీపురుషులు అలా ఘోషిస్తూనే ఉన్నారు. 1946లో తిరుగుబాటు చేసిన రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ నావికులు వందేమాతరం అంటూ నినదిస్తూ బ్రిటిష్ యుద్ధనౌకలపై జాతీయ పతాకను ఆవిష్కరించారు. మొద్దునిద్రలో ఉన్నవారినైనా మేల్కొలిపే మంత్రశక్తి వందేమాతరానికి ఉందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఇన్నేళ్లయినా వన్నె తగ్గకుండా మనజీవితాల్లో అది పెనవేసుకుపోయింది. భారతజాతిని కలసి ఉంచే గీతంగా నిలిచింది. స్వాతంత్ర్య ఉ ద్యమంలో వెలిగిన ఈగీతాజ్యోతి ఇంకా జ్వాజ్వల్యమానంగా వెలుగుతోంది. ఇప్పుడు ఏడాది ఉత్సవాల్లో భాగంగా వందేమాతరం పూర్తిరూపంలో ప్రతిధ్వనిస్తూ యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. వందేమాతరం కేవలం గత వైభవ స్మరణం కారాదు. మనజాతిని మేల్కొలిపే ఉజ్వల భవిష్యత్తుకు ప్రేరణగానూ తీసుకోవాలి. భారత ఆత్మను ఆవహించుకునే గీతంగా చూడాలి. ఘనమైన భారతదేశ సంస్కృతీ నాగరికతలపై మనకున్న అభిమానాలకు నిదర్శనమైన ఆ గీతస్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం మనందరి బాధ్యత. వందేమాతరం పారతంత్ర భారతదేశానికి తొలి మేల్కొలుపు. మొక్కవోని దీక్షను చాటిన స్వేచ్ఛా గీతమది. భారతదేశపు ఆత్మ నుంచి జనించిన ఈ గీతం అజరామజరంగా నిలుస్తుంది. తరతరాలకు ఉత్తేజమిస్తుంది. భారతీయత అనే కోణం నుంచి మన చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను వీక్షించి... నిరంతరం స్ఫూర్తి పొంది... సదా కార్యాచరణలో నిమగ్నం కావాలని ప్రబోధించే దివ్య గానంగా వందేమాతరం నిరంతర స్మరణ కావాలి. పాలకులు దీన్ని ప్రేరణగా తీసుకుని భారత పునరుజ్జీవానికి అంకితం కావాలి. కేవలం గీతాలాపనతో సరిపుచ్చక భారత ఉజ్వల భవిష్యత్‌కు ప్రేరణగా తీసుకోవాలి. దేశంముందు వందనం చేయడంతో పాటు, సంకల్ప సిద్ధి కోసం వందేమాతరం గీతాన్ని ఆలపించాలి. దేశీయంగా స్వయం సమృద్ధి సాంధించేందుకు నేటికీ ఇది ప్రేరణ మంత్రంగా నిలవాలని ఆశిద్దాం.

## వేములవాడలో వైభవంగా సామూహిక దీపోత్సవం

### వేములవాడ భీమేశ్వర ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కార్తీక మాస పవిత్రతను చాటే విధంగా వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ దీపోత్సవాన్ని అక్టోబర్ 22 (బుధవారం) నుండి నవంబర్ 20 (గురువారం) వరకు నిర్వహి ంచనున్నారు. కార్యక్రమంలో భాగంగా, శు క్రవారం సాయంత్రం 17వ రోజు వేడుకలు జరిగాయి. భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు గారి ఆధ్వర్యంలో భీమేశ్వర స్వామి ఆలయ సేవా సమితి సభ్యులు ఆలపిస్తున్న భక్తి గీతాలు, భజన లు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ పవిత్ర మాసంలో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**సుహాసినీలకు వాయనం పంపిణీ**

ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు ఈ సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్ర మాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చబడు తాయని ఆలయ అధికారులు తెలిపారు. ముఖ్యంగా, సుహాసినీల ఆధ్వర్యంలో జరిగే ఈ దీపోత్సవంలో పాల్గొన్న వారికి ఆలయ అర్చకులు మరియు ఉద్యోగుల చేతుల మీదుగా వాయనం, పసుపు కుంకుమ, అక్షింతలు, గాజులు, స్వామివారి ఫోటో లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు టి. రాజేశ్వర్, గట్టు గౌతమ్, కంఠం



చైతన్యలతో పాటు ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు. కార్తీక దీపోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివస్తున్నారు.

## జాతీయ గేయం వందేమాతరానికి 150 ఏళ్లు

**పటాన్ చెరు నీలగిరి వార్త ..**

స్వాతంత్రోద్యమంలో కోట్ల మంది భారతీయులలో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు. ఏడాది పొడవునా అంటే 7 నవంబర్ 2026 వరకు కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వందేమాతరం గేయాన్ని బంకించంద్ర చటర్జీ రచించారు. వందేమాతర గేయం తొలిసారి చటర్జీ రచించిన ఆనంద్ మట్ నవలలో ప్రచురింపబడింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. నవంబర్ 7న ఉదయం 10 గంటలకు దేశవ్యాప్తంగా అందరూ వందేమాతరం ఆలపించాలని కోరింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.ఆరోజున పౌరులు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు,పోలీసులు, వైద్యులు, ఉపాధ్యాయులు, దుకాణదారులు ఇతర వర్గాల ప్రజలంతా పాల్గొనాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విద్యాలయాలతో పాటు జిల్లా, మండల స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించింది. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ ఎల్ఐజిలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, శరత్, నారాయణ, నందారెడ్డి, శ్రీనివాస్,లక్ష్మణ్, జనార్ధన్ రెడ్డి, కనకరాజు, కిషోర్, జనార్ధన్, రఘు రెడ్డి, కటిక లక్ష్మణ్, రాజేశ్వరి, సుధాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రోడ్డు ప్రమాదంలో తల్లి తండ్రులను కోల్పోయిన పిల్లలు అనాతలు కావద్దు

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కుమార్

**తాండూరు,నవంబర్ 7 నీలగిరివార్త :**

రోడ్డు ప్రమాదంలో తల్లి తండ్రులను కోల్పోయిన పిల్లలు అనాతలు కాకుండ అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కుమార్ అన్నారు. చేవెళ్ల బస్సు ప్రమాదం లో తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయిన యాలాల మండలం హాజీపూర్ చిన్నారులకు గ్రాసరి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న వయసు లోనే తనవాళ్ళను కోల్పోయి గుండెలవిసేలా రోదిస్తున్న ఆ పిల్లలను చుస్తే ఎవ్వరికైనా గుండె బరువెక్కుతుందన్నారు. మనమందరం ఉన్నామని వాళ్ళు ఒంటరి కాదని వారికీ భరోసా కల్పిద్దాం, భవిష్యత్తులో వాళ్లకు మంచి జీవితం కలిగేలా మనవంతు సహాయం అందిద్దాం అన్నారు. పెద్ద అమ్మాయి కి 10 క్లాస్ ఎగ్జామ్స్ రాయిస్తానని చెప్పారు. అదేవిదంగా ప్రభుత్వం అమ్మాయి కి ఉద్యోగ భరోసా నివ్వాలని విజ్ఞప్తి చేసారు. ఈ విషయం స్థానిక మ్మెల్యే మనోహర్ రెడ్డి కి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ద్రుష్టి కి తీసుకెల్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు భద్రశ్వర్, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో తల్లీ తండ్రులను కోల్పోయిన పిల్లలకు గ్రాసం అందజేసిన బీజేపీ నాయకులు

## సైబర్ క్రైమ్, సిడిఆర్ అనాలిసిస్‌పై జిల్లా పోలీసులకు ఒకరోజు వర్క్‌షాప్

### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా పోలీసులకు సైబర్ క్రైమ్, కాల్ డేటా రికార్డు (సిడిఆర్) అనాలిసిస్‌పై జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో (డిటిసి) నిపుణులతో ఒకరోజు ప్రత్యేక వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే పోలీసు సిబ్బంది తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కాల్ డేటా రికార్డు (సిడిఆర్) విశ్లేషణ ద్వారా నేరాలను ఛేదించడంలో మరింత వేగం, స్పష్టత సాధ్యమవుతుందని వివరించారు. జిల్లాలో సైబర్ క్రైమ్ సంఘటనలను గణనీయంగా తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలు, ముఖ్యంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాల్సిన ఆవశ్యకత గురించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ బి రాములు నాయక్ గారు,ఎస్.శ్రీనివాసులు (డిఎస్పి, డిటిసి వికారాబాద్), శ్రీనివాస్ రెడ్డి (డిఎస్పి వికారాబాద్), జానయ్య (డిఎస్పి, డిసిఆర్‌బి వికారాబాద్) తో పాటు, సిఐ అధికారులైన ఎన్. శ్రీధర్ రెడ్డి (కోడంగల్), ఎస్.శ్రీనివాస్ రెడ్డి (పరిగి), జి.వెంకట్ (మొమింపేట్), వై. నాగేశ్ (కరణ్ కోట్) హాజరయ్యారు. వీరితో పాటు 09 మంది ఎస్.ఐ.లు, 02 మంది హెచ్.సి.లు, 19 మంది పి.సి.లు సహా మొత్తం 34 మంది పోలీసు సిబ్బంది ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని శిక్షణ వివరాలను తెలుసుకున్నారు



## శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథుడి దయ ప్రజలపై సంపూర్ణంగా ఉండాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన నవగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా గత రెండు రోజులుగా ఋత్వికులచే మహా కుంభాభిషేకలు నిర్వహించగా నిర్వహించిన నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఏకామ్రనాథ దేవాలయంలో స్వామి వారికి , నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అతి మహిమాన్వితమైన శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ స్వామి దయ ప్రజలపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఖలీల్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ సురేష్, సలహాదారులు రామేశ్వర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, నారాయణ రెడ్డి, బీమప్ప, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్లు కెబిఆర్ ప్రసాద్, డి.పోచయ్య, గోపాల్ రెడ్డి, రాంరెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా

### వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య విస్తృత ప్రచారం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా బోరబండ డివిజన్ స్వరాజ్ నగర్, బంజారా బస్తీల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను అప్యాయంగా పలుకరించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 11 వ తేదీన జరిగే ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. నగరాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి నిరంతరం పాటు పడుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉండి, నిరంతరం నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం తపించే నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.





## వికారాబాద్‌లో ఆలస్యంగా తెలిసిన ఘటన

### మైనర్ బాలికపై దారుణం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**మోమిన్పేట్ మండలం**



వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండల కేంద్రంలో జరిగిన ఒక సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి ఆటోలో తీసుకెళ్లి, చీమలదరి ప్రాంతంలోని ఓ వేన్చర్లో అత్యాచారం చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. సమాచారం ప్రకారం, వహీద్ (24) అనే వ్యక్తి 14 సంవత్సరాల బాలికను ఆశలు చూపించి తన వెంట తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బాలికపై దారుణం చేసి, వీడియో చిత్రీకరణ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ?ర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీతో పాటు పొక్సో చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. నిందితుడిని రిమాండ్‌కు తరలించే ప్రక్రియ కొనసాగుతోంది.పోలీసులు స్థానిక సాక్ష్యం, డిజిటల్ ఆధారాలు, మెడికల్ రిపోర్టులు వంటి వివరాలను సేకరిస్తూ విచారణను ముందుకు తీసుకుపోతున్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

- జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ లింగ్యా నాయక్

**తాండూరు,నవంబర్7 నీలగిరి వార్త:**

రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలు నడిపించాలని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. శుక్రవారం తాండూరు డిసి ఎం ఎస్ ఆవరణలో వరి , మొక్క జొన్న కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండాకొనుగోలు చేయాలనీ,కనీస మద్దతు ధర గ్రేడ్- ఏ రకానికి రూ.2389/- చొప్పున సన్న రకానికి రూ. 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు ఎవ్వరు కూడా దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం అందించే సౌకర్యాలను ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవిగౌడ్, డి సి ఎం ఎస్ మేనేజర్ మోహన్ కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



తూకాలు చేస్తున్న కలెక్టర్ లింగ్యనాయక్

## షేక్ పేట్ డివిజన్ లోని బిజెఆర్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ డివిజన్ బిజెఆర్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఈరోజు లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సతీమణి వర్షయాదవ్ ల తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ బిజెఆర్ నగర్ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమా పథకాలు వాటి లబ్ధి పట్ల క్లుప్తంగా వివరించారు..ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పార్టీ నాయకులు, ఇంచార్జ్ లు, మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## గ్రామీణ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి..

మాజీ జెడ్పిటిసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు.

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ కళాకారులు,కళలు అంతరించి పోతున్నాయని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ప్రభుత్వం కూడా ప్రోత్సాహాలు ఇచ్చి కాపాడాలని ఆత్మకూరు మాజీ జెడ్పిటీఫి సభ్యులు సీనియర్ నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అన్నారు.ప్రభుత్వం వీరికి నామమాత్రపు పారితోషకాలు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బుడిగ జంగాలు,సింధు కళాకారులు,బుడు బుడుకల వారు,పగటి వేశకాళ్ళు,మోండివారు,సాధన శూరులు,ఇటువంటి కళలన్ని అంతరించి పోతున్నాయని వాటికలు నాటకాలు, బుర్రకథలు,గొల్లసుద్దులు,పగటి వేషాలు,తోలు బొమ్మలు దాదాపు అంతరించాయని వీటిని సంరక్షించే బాధ్యత మనందరిపై ఉందని ప్రభుత్వాలు కూడా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి అబ్బసాయిలు, యాదగిరి, చిన అబ్బ సాయిలు, బాలయ్య, ముప్పు ఎల్లయ్య పాల్గొన్నారు.



## రైతులకు మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు:-

చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్య”

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబ్ పేట్ మండలం వట్టిమీనపల్లి గ్రామ సమీపంలో గల గోదాంలో మార్క్ ఫెడ్ సౌజన్యంతో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు “కాలే యాదయ్య” .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు ప్రభుత్వ మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి , ఎల్లకొండ మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ , చిట్టికిద్దా మాజీ ఎంపీటీసీ మమ్మద్ ఇక్బాల్ ,ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కట్లశేఖర్ రెడ్డి, సిద్దార్థ హాస్పిటల్ ఆధ్వర్యం లో ఉచిత మెగా వైద్య శిభిరం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన శుభ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని ఇందిరా నగర్ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కట్ల శేఖర్ రెడ్డి, సిద్దార్థ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఇందిరానగర్ బస్తి ప్రజలకు, జనరల్ పిజిషన్, ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, డెంటల్, వంటి వైద్య నిపుణులతో ఉచిత వైద్య పరీక్షలునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ వీ జగదీశ్వర్ గౌడ్, విచ్చేసి మెగా ఉచిత వైద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు, జగదీశ్వర్ గౌడ్, కార్య క్రమాన్ని ఉద్దేశించి యువ నాయకులలో ఇలాంటి సేవా గుణం ఉండటం అభినం దనీయం కాంగ్రెస్ పార్టీలో తనకు ఏలాంటి పదవులు లేనప్పటికీ తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహి స్తున్నటువంటి యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి అంటూ వారి విశిష్ట సేవలను అభినందించారు.ఈ సందర్భంగా కట్ల శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించి, వైద్యం పట్ల అవగాహన కల్పించడం కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది, అలాగే చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేద బలహీన వర్గాలకు పోస్ట్ ఆఫీస్ స్కీముల పట్ల అవగాహన కల్పిస్తూ ఇందిరానగర్ బస్తీ ప్రజలకు తక్కువ మొత్తంలో పెద్ద లాభాలు ఉండే స్కీములను అర్థమయ్యేలా వివరిస్తూ వారి బాధ్యతను మాతో పాటు కలిసి సేవా గుణంతో ముందుకు వచ్చిన టువంటి చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి, మదినగూడ సిద్ధార్థ హాస్పిటల్




వైద్య నిపుణులకు సిబ్బందికి, కృతజ్ఞతలు తెలిపారు, తదనంతరం ఇందిరానగర్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులతో కలిసి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సంద ర్భంగా కేక్ కట్ చేయించి, విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా, వేడుకగా జరుపు కున్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, ఉరిటి వెంకట్రావు, శివరాత్రి యాదయ్య, యూత్ కాంగ్రెస్ చందానగర్ 110 డివిజన్ ప్రెసిడెంట్ మధు కుమార్, ఇందిరానగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు..

## జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపుకై ముమ్మరంగా ప్రచారం..

పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



ఎన్నికల ప్రచార గడువు ముగుస్తుండడం తో ఒక్కసారిగా ప్రచారం ఊపందుకుంది. జూబ్లీ హిల్స్ ఎన్నికల సందర్భంగా యూసుఫ్ గూడ, ఎర్రగడ్డ, కళ్యాణ్ నగర్, కృష్ణానగర్, వివిధ ప్రాంతాలలో మహా పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఈ సందర్భంగా ఓటర్ లను కోరారు. నవీన్ యాదవ్ ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపం చుకు ంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరికీ అండదండగా ఉంటూ అందరివాడు అనిపిం చుకున్న నవీన్ యాదవ్ ప్రజలు ఆశీర్వదించాలి అని జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే నవీన్ యాదవ్ నీ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, పాములేటి యాదవ్, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరిబాబు యాదవ్, గొర్రెల మేకల సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, సినిమా ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణయాదవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు మ బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## జిల్లా పోలీస్ కార్యలయం లో “వందే మాతరం” జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన “వందే మాతరం” జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని, వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో “వందే మాతరం” గీతం 150 సంవత్సరాల వేడుకలను జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు,డిపిఓ సిబ్బంది,హెూం గార్డ్స్ అధికారులు అందరూ సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగింది. అనంతరం ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ “వందే మాతరం” గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, మరియు దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు.జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఏఓ ఖజామోహియోద్దీన్ ,డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు , ఆర్ఐ లు అంజాత్ పాషా,డేవిడ్,ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు,డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది



## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబ్ పెట్ మండలం యావాపూర్ మల్లయ్య కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ...లి లింగంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ తమ్ముడి వివాహ వేడుక లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ . ...లి శంకర్ పల్లీ మండలం మొకిల తండా కి చెందిన సీనియర్ నాయకులు ఈశ్వర్, రమేష్ వారి బంధువుల వివాహ వేడుకలో పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రసాద్ , లక్మణ్,అశోక్ , శంకర్ పల్లి ముదిరాజ్ సంగ అధ్యక్షులు మైసయ్య ఐలయ్య , కుమార్,గోపాల్,లక్ష్మి ప్రసాద్, కుమార్ , వెంకటేష్ , శ్రీశైలం , పరమేష్ , కృష్ణ, శ్రీనివాస్ , ప్రభాకర్, రమేష్ నాయక్ శంకర్ నాయక్ విజయ్ నాయక్ పుల్ల నాయక్ రాము నాయక్ ధను నాయక్,ఈశ్వర్ , రమేష్ , శంకర్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....



## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య నాయకులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

లింగంపల్లి వాస్తవుల గంగాడ కుమార్ తమ్ముని వివాహానికి హాజరైన నాయకులు మధుసూదన్ రెడ్డి బి బ్లాక్ అధ్యక్ష మేడిపల్లి వెంకటయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ప్రభాకర్ రెడ్డి ఒట్టిమీద పల్లి సర్పంచ్ని మల్లారెడ్డి అర్కతల మాజీ సర్పంచ్ ఏం రాములు అర్కతల మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ ఈ సంగారెడ్డి వి రాములు జి ప్రసాద్ పి మల్లేష్ కుమార్ ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు ఆశీర్వదించినారుపి



# మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికడదాం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



జగద్గిరిగుట్ట లో మాదకద్రవ్యాల విక్రయాన్ని అడ్డుకొని గంజాయి లేని జగద్గిరిగుట్టను నిర్మించాలని కోరుతూ నేడు జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల కార్యదర్శి కె స్వామిలు, సీనియర్ నాయకులు ఏసురత్నం పాల్గొని నేడు సమాజంలో ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా సమాజంలో అలజడి సృష్టిస్తూ సమాజంలో ప్రశాంతికి అభద్రతకు కారణం అవుతున్న నేపథ్యంలో జగద్గిరిగుట్ట ప్రాంతంలో మాదకద్రవ్యాలను అమ్మడాన్ని అడ్డుకోవడానికి జగద్గిరిగుట్టలోని అన్ని బస్తీల బస్తి పెద్దలు బస్తీ కమిటీ సభ్యులు ప్రజలు కలిసి రావాలని కోరుతూ ఈనెల 11 నాడు జగద్గిరిగుట్టలో పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకొని పోయి ఒక సమావేశన్ని నిర్వహిస్తున్నామని కావున ప్రతి సమావేశానికి అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈనెల 11న జరగబోయే సమావేశానికి అందర్నీ ఆహ్వానించడానికి రేపటి నుంచి కార్యక్రమాలను మొదలుపెడతామని దీంతోనైనా జగద్గిరిగుట్టలో మాదకద్రవ్యాలను అరికట్టవచ్చని ప్రజల భవిష్యత్తును కాపాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, బాబు ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ కోశాధికారి సదానందం, దుర్గయ్య, కే వెంకటేష్, సహదేవ్ రెడ్డి, యువజన నాయకులు కీర్తి, జంబు, చంద్రకాంత్, నారాయణ మేస్త్రి, ఇమామ్, మైనారిటీ నాయకులు హమీద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# “అసౌకర్యాలమధ్యప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు”

"ఇబ్బంది పడుతున్న రోగులు పట్టించుకోని జిల్లాయంత్రాంగం”
వ్యవసాయకార్మికసంఘంజిల్లా అధ్యక్షులుములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 7**

మునగాల:మండలంలోని మునగాల రేపాల వున్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వసతులు లేక రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు శుక్రవారం స్థానిక మునగాల రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని వారు తెలిపారు రేపాల మునగాల మండల కేంద్రంలో ఉండేటటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన వసతులు లేవని వారన్నారు రోగులకు మంచినీరు కూర్చోటానికి కుర్చీలు సరైన మందులు లేక ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లు,మండలకేంద్రంలో నిర్మించిన నూతన భవనం నిర్మించుకున్నప్పటికీ అట్టి భవనం లో సరైన వసతులు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు మునగాల హాస్పిటల్లో 10 పోస్టులు ఖాళీ ఉన్నప్పటికీ అవి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు రేపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఒక్కరే డాక్టర్ ఉండటం వల్ల రోగులకు సరైన వైద్యం అందట్లేదని అన్నారు కాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ వైద్యం మరింత ఫిరమైందని వారు అన్నారు రోగులకు రక్త పరీక్ష చేసేందుకు సరైన పరికరాలు లేక సూర్యాపేటకు తరలిస్తున్నారని వారు అన్నారు జాతీయ రహదారిపై ఉన్న ఈ హాస్పిటల్లో గతంలో పోస్టుమార్టం సెంటర్ ఉన్నప్పటికీ ఆ సెంటర్ను తొలగించడం సరైన కాదని వారన్నారు వెంటనే పోస్టుమార్టం కేంద్రాలను పునర్దించాలని డిమాండ్ చేశారు, ఈసర్వే కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, అరె రామ కృష్ణారెడ్డి,మండల నాయకులు కిన్నెర వెంకన్న,గడ్డ వెంకన్న,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.




# వందేమాతరం గీతం స్వాతంత్ర్య పోరాట సమయంలో దేశ ప్రజలను ఐక్యం చేసింది

జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్
సూర్యాపేట జిల్లా కేంద్రంలో
ఘనంగా వందేమాతరం 150 వ సంవత్సరం వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వందేమాతరం గీతం స్వాతంత్ర ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు ఒక ఆయుధంగా పని చేసిందని వందేమాతరం స్ఫూర్తితో వందలాదిమంది స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశం కోసం ప్రాణాలు అర్పించారని వారి స్ఫూర్తితో నేటి యువత దేశ సమైక్యత కోసం దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్ నుండి వాణిజ్య భవన్ సెంటర్ వరకు జరిగిన ర్యాలి లో వందలాది మంది విద్యార్థులతో కలిసి జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ లో విద్యార్థులు భారత్ మాతా కి జై, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద వందేమాతరం ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని వందలాది మంది విద్యార్థులతో, పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ 1875 సంవత్సరంలో బెంగాల్ కు చెందిన ప్రముఖ కవి బంకించంద్ర చటర్జీ ఆనందమఠ్ అనే గ్రంథం లో సంస్కృతంలో రాసినటువంటి గీతం వందేమాతరం అని, ఇది భారతదేశ స్వతంత్ర ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పిందని, దేశాన్ని కులాలకు మతాలకు అతీతంగా ఐక్యం చేయడంలో స్వతంత్ర పోరాటాన్ని ముందుకు నడపడంలో వందేమాతర గీతం కీలకపాత్ర పోషించిందని ఆయన అన్నారు. 1947 లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, నేటి వరకు కూడ స్వాతంత్ర్య పోరాటం స్ఫూర్తితో దేశం ఒక్కటిగా నిలిచిందని ఆయన అన్నారు. నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు కాబట్టి వారందరూ కూడా తాము ఎంచుకున్న రంగాలలో ముందుకు పోవాలని, శాస్త్ర సాంకేతిక, విజ్ఞాన రంగాలలో దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టాలని, భారత్ దేశ ఖ్యాతి ని విశ్వవ్యాప్తం చేయాలని,దేశ సమైక్యత కోసం దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశం కోసం ఎందరో మహానుభావులు మహాత్మా గాంధీ జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర తిలక్ ఇంకా వేలాదిమంది నాయకులు దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేశారని, వారందరి స్ఫూర్తితో నేటి యువత పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన వందేమాతరం ఉద్యమ కమిటీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అనంతం జాతీయ జెండాను ఎగురవేసి జనగణమన గీతం ఆలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్ , నరసింహ చారి, సిఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, వందేమాతరం గీతారాపన కమిటీ సభ్యులు నాగవల్లి ప్రభాకర్, తోట శ్యాం ప్రసాద్, పర్వతం శ్రీధర్, చల్లమల్ల నరసింహ, ప్రసన్న, దశరథ, సృజన్ కుమార్, ఉపేందర్, వెంకటరెడ్డి, హైమవతి, శ్రీదేవి, మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# కొండ మల్లేపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

రోడ్డు ప్రమాదాల పైన ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామ పోలీసు అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకి అందుబాటులో ఉంటూ పని చేయాలన్నారు. దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు, స్థితిగతుల గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలు, సిబ్బందికి కేటాయించిన కిట్లను పరిశీలించడం జరిగింది. స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, సీఐ నవీన్ కుమార్ ఎస్.ఐ రమేష్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం

**దేవరకొండ నీలగిరి వార్త**

వందేమాతరం రచించి 150 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక మార్కండేయ స్వామి దుర్గామాత దేవాలయంలో పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహికంగా వందేమాతరాన్ని ఆలపించి వందేమాతర గేయం యొక్క ప్రాముఖ్యత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆరాధన మహిళలు తదితరులు పాల్గొన్నారు. వనం వసంత, గుర్రం విజయలక్ష్మి ,చేరుపల్లి జయలక్ష్మి ,వడ్డేపల్లి గీత, చిలివేరు ముత్తమ్మ ,వనం మానస, ముశిని ధనలక్ష్మి, గంజి యాదేశ్వరి , విడియాల యాదమ్మ , విడియాల లక్ష్మి, జ్యోతి , రేణుక , సునీత, శ్రీలత , రమ్య, , పద్మ , శ్రీనివాస్ , వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకకు హాజరైన టీ వైజె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

**నీలగిరి వార్త/ నల్గొండ జిల్లా బ్యూరో/ నవంబర్ 7**

భాగ్యనగరం లోని సుచిత్ర ఎల్.వి కన్వెన్షన్ లో శుక్రవారం జరిగిన కుర్తివాడ గ్రామానికి చెందిన రిపోర్టర్ మన్నే రవీందర్,లావణ్య కూతురు వివాహానికి టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులను శ్రీ వర్ష,శ్రీనివాస్ రావు ను ఆశీర్వదించారు. ఈసందర్బంగా మెదక్ జిల్లా,పాపన్నపేట మండల రిపోర్టర్లు.. కిరణ్, మధుసూదన్,స్వామి,కృష్ణ,భాస్కర్ చారీ,లక్ష్మణ్,దయానంద్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# 40 లక్షల రూపాయల సింగిల్ ప్రీమియం

**దేవరకొండ నీలగిరి వార్త**



వృత్తియే దైవంగా నిరంతరం విశేష సేవలు అందిస్తూ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి.శంకర్ సహకారంతో దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో సింగిల్ ప్రీమియం 40 రూపాయలు 2025 - 26 సంవత్సరానికి గాను నాలుగు సార్లు ఎం డి ఆర్ టీ సాధించిన ఇమ్మడి భద్రయ్య ను బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్, డెవలప్మెంట్ ఆఫీసర్ పి . శంకర్ శుక్రవారం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తక్షణమే నిర్మించుకోవాలి

ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 07:**



మునగాల:ప్రభుత్వం ఇండ్లు లేని పేదవారికి ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలతో తక్కువ ఖర్చు లో నిర్మించుకోవాలని ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ కోరారు, శుక్రవారం మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని, ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతలో మండలంలో ఈ గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంచుకొని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను 156 మంజూరు చేయడం జరిగిందని, కానీ లబ్ధిదారులు కొంతమంది ఇంకా పనులు ప్రారంభించకుండా నిర్మించకుండా ఉన్నారని,ఇందిరమ్మ ఇల్లు వచ్చిన ప్రతి ఒక్క లబ్ధిదారుడు తప్పనిసరిగా త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలని లేనియెడల క్యాన్సిల్ చేసి అర్హులైన వారికి ఇండ్లు నిర్మించుకునే, అర్హత గల వారికిమంజూరుచేయడంజరుగుతుందనితెలిపారు.మంజూరైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు, ఈ సందర్భంగా ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ తెలిపారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆన్‌లైన్ మోసాల పట్ల మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని
మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 7**



మునగాల: ఆన్లైన్ మోసాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి ప్రవీణ్ కుమార్ సూచించారు. గురువారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లా డుతూ ..వాట్సప్‌ల ద్వారా వచ్చే లింక్‌లను ఓపన్ చేయరాదని, లాటరీ తగిలిం దని, బహుమతి వచ్చిందని అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. మండలంలోని వ్యాపారస్తులు తమ దుకాణాల వద్ద, మెయిన్ సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలను ప్రలోభాలకు గురిచేసే వ్యక్తుల సమాచారం పోలీసులకు తెలియజేయాలని అన్నారు.

# దుబ్బ రూప మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**నీలగిరి వార్త / నల్గొండ జిల్లా బ్యూరో/ నవంబర్ 7**

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బరూప ఆకస్మిక మరణం పట్ల డిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సంతాపం తెలిపారు.ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తనతో పాటు చురుకుగా పాల్గొన్నదని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టిన దుబ్బ రూప ఆ కార్యక్రమం విజయవంతం చేయడంలో తన వంతు కృషి చేశారని అన్నారు.దుబ్బ రూప మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి క్రీడల ఎంపిక

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో దేవరకొండ డివిజన్ స్థాయి గిరిజన క్రీడా ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డిటిడబ్ల్యు చత్రు నాయక్, ఆర్డీవో రమణారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారి చత్రు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ స్థాయిలో గిరిజన శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సుమారు 250 మంది విద్యార్థులు అండర్-14 అండర్ -17 విభాగంలో కబడ్డీ కోకో వాలీబాల్ చెస్ క్యారమ్స్ పోటీలలో మండల స్థాయి ఎంపికలు జరుగుతున్నాయని వారు తెలిపారు. గిరిజన విద్యార్థులు క్రీడల ద్వారా గిరిజన ప్రాంతాల నుండి క్రీడా ప్రతిభను వెలికి తీసి వారికి జాతీయ స్థాయి లో ప్రోత్సాహం అందించాలన్న దృఢ సంకల్పంతో ఎంపికలు చేపట్టామని వారు తెలిపారు. ఇలాంటి క్రీడలు నిర్వహించడం వలన విద్యార్థుల్లోని ప్రత్యేక మెలకువలతో అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చన్నారు. ప్రభుత్వం గిరిజన పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడంతో గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన తో పాటు పాఠశాలల్లో కళాశాలలో ఇలాంటి క్రీడలకు మరింత అవకాశలు పెరుగుతాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏటిడబ్ల్యూఓ, ఆశ్రమ పాఠశాల చెందిన వార్డెన్లు పీటిలు తదితరులు పాల్గొన్నారు..



# మోంథా తుపాన్ ప్రభావం తో దెబ్బతిన్న పంటలను రైతులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన వ్యవసాయ మార్కెట్

## కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం....**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ఇటీవల వచ్చిన మోంథా తుపాను కారణంగా రైతులు పండించిన వరి పంట పడిపోయి పూర్తిగా దెబ్బతిన్నాయి .దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల తో రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో దెబ్బతిన్న పంట నష్టం అంచనా కోసం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతులను అన్ని విధాలుగా అదుకుంటారన్నారు.పంట దెబ్బతిన్న రైతులు ఎవరూ అధైర్య పడవద్దని వారికి భరోసా ఇచ్చారు.వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వారికి అన్ని రకాలుగా న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు.వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన సమయంలో రైతులు వారి పాస్ బుక్ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు....



# వందేమాతరంకు 150 వసంతాలు

## - విద్యార్థుల్లో దేశభక్తి జ్వాలలు రగిలించిన సాయి మెరిట్ హై స్కూల్.

**ముదిగొండ, నవంబర్ 7, నీలగిరి వార్త.**

జాతీయ గీతం "వందేమాతరం"కు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హై స్కూల్‌లో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ కందుల శంకరయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ భక్తిశ్రద్ధలతో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జాతీయ గీతం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు.కరస్పాండెంట్ శంకరయ్య మాట్లాడుతూ వందేమాతరం కేవలం ఒక గీతం కాదని, అది భారత స్వాతంత్ర్య సమరయోధుల గుండెల్లో జ్వాలలైన దేశభక్తి స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. బంకిమ్‌చంద్ర చటర్జీ రాసిన ఈ గేయం భారత మాత పట్ల మనకున్న గౌరవం, ప్రేమ, త్యాగస్ఫూర్తిని ప్రతిబింబిస్తుందన్నారు. 1905 బెంగాల్ విభజన సమయంలో ఈ గేయం ఉద్యమకారులకు ఉత్సాహాన్ని నింపిందని, ఆ కాలంలో వందేమాతరం నినాదం దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య జ్వాలలు రగిలించిందని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. విద్యార్థులు వందేమాతరం గీతంకు అనుగుణంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి, దేశభక్తి నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు.వందేమాతరం ౧ దేశ హృదయమంతా దేశమాత పట్ల భక్తి నిండిన గానం అనే సందేశంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.



# హైదరాబాద్ జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఎన్నికల కోసం ముదిగొండ టీఆర్ఎస్ నాయకుల ప్రచారం.

**ముదిగొండ, నవంబర్ 7 నీలగిరి వార్త:**

హైదరాబాద్ జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముదిగొండ మండల బీఆర్ఎస్ నాయకులు చురుకుగా పాల్గొంటున్నారు. పార్టీ అభ్యర్థి విజయాన్ని సాధించేందుకు, నగర ప్రజల్లోనూ విస్తృతంగా మద్దతు కల్పించాలనే లక్ష్యంతో వీరు ప్రచార బృందంగా హైదరాబాద్ లో ప్రచారం చేస్తున్నారు.ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బంకా మల్లయ్య, తోటమల గురుమూర్తి, శంకర్ తదితరులు జూబ్లీ హిల్స్ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజలకు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు వివరించి, మరోసారి బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధించిన అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ విజయం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రాంతీయ నాయకులు ముదిగొండ బృందం చేసిన కృషిని అభినందించారు.



# విలేకరులతో మాట్లాడుతున్న ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు

## ఈ నెల 9 న నెల నెలా ఉచిత వైద్య శిబిరం 100 రూపాయలకే బీపీ షుగర్ మందులు వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు పిలుపు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఈనెల 9 వ తేదీన (ఆదివారము) నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే 35వ నెల నెలా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, మూర్ఛ (ఫిట్స్), తలనొప్పి, మూత్రపిండాల వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఏటుకూరి రామారావు ఎంబీబీఎస్, (సీనియర్ ఫిజీషియన్) డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్) డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి (ఇఎన్టి) చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ హస్నద్ బాబా ఎంబిబిఎస్, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణుల రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీ క్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకు రావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన విజేతలు వీరే....

**నీలగిరి వార్త /వైరా**

.వైరా బాలికల గురుకులంలో జరుగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 11వ జోనల్ స్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్ రెండవ రోజు ఫలితాలను శుక్రవారం ప్రిన్సిపాల్ వెలువరించారు.అత్యంత ఉత్సాహభరితంగా అండర్ 14,అండర్ 17, అండర్ 19 విభాగాల్లో జరిగిన పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.అండర్ 14 విభాగంలో 200 మీటర్స్ పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలు వరుసగా ఎస్ .భార్గవి( వైరా) ,ఏ.ఏంజెల్ (టేకులపల్లి) , పి.స్రవంతి కల్లూరు. సాధించారు.400 మీటర్స్ పరుగుపందెంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా ఎస్ భార్గవి వైరా, పి స్రవంతి కల్లూరు ,జె.కావ్య శ్రీ -వైరా,600 మీటర్స్ పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా పి స్రవంతి కల్లూరు, సిహెచ్ మహాలక్ష్మి ఇల్లందు, ఏ లక్ష్మిత్రివేణి వైరా సాధించారు.షాట్ పుట్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా డి భవ్య శ్రీ అడవి మల్లెల, ఎస్ భార్గవి వైరా ,వి మేఘవర్షిత కూసుమంచి సాధించారు.లాంగ్ జంప్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా ఏ లక్ష్మి త్రివేణి వైరా ,ఎస్ భార్గవి వైరా ,కె నవ్య ఇల్లందు లు సాధించారు.చదరంగం లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా షణ్ముఖ ఎర్రుపాలెం, కె వర్షిత ఇల్లందు, జి హర్షిత అడవి మల్లెల సాధించారుక్యారమ్స్ డబుల్స్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలు వరుసగా పి సుకన్య మరియు స్వర్ణమనీష్ కూసుమంచి ,ఎస్ వింధ్య మరియు ఎం ప్రణీత ఎర్రుపాలెం సాధించారుఅండర్ 17 విభాగంలో 200 మీటర్స్ పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలు వరుసగా టి.రేష్మ( వైరా) ,సిహెచ్ వెన్నెల ఇల్లందు , జి.మంజుని కల్లూరు. సాధించారు.400 మీటర్స్ పరుగుపందెంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా టి.రేష్మ వైరా, సిహెచ్ వెన్నెల ఇల్లందు ,ఎం. హర్షిని -ఇల్లందు,1500 మీటర్స్ పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా కైలా సాయిశ్రీ ముల్కలపల్లి, టి.మానస ఇల్లందు, పి.హర్షిత మధిర సాధించారు.3000 మీటర్స్ పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులు వరుసగా అఖిల సాయిశ్రీ ములకలపల్లి , మానస ఇల్లందు ,,ఏ సాక్షిత ములకలపల్లి సాధించారు.షాట్ పుట్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా టి.ఉమారాణి అడవి మల్లెల,డి.స్వాతి కూసుమంచి , ఏ సంజన ఎర్రుపాలెం సాధించారు.లాంగ్ జంప్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా సిహెచ్ వెన్నెల ఇల్లందు, టి రేష్మ వైరా ఎం హర్షిని ఇల్లందు సాధించారు.చదరంగం లో ప్రథమ, ద్వితీయ, జి హర్షిత అడవి మల్లెల సౌమ్యశ్రీ నేలకొండపల్లి బహుమతులు వరుసగా సాధించారు క్యారమ్స్ డబుల్స్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలు వరుసగా డి హర్షిత మరియు సాత్విక కల్లూరు భద్రాచలం సాధించారు.ె గెలుపొందిన విద్యార్థులకు సంక్షేమ గురుకులాల జోనల్ అధికారి ఎస్ విద్యా రాణి మరియు వైరా గురుకుల ప్రిన్సిపల్ డాక్టర్ డి సమత ఇతర గురుకులాల ప్రిన్సిపల్స్ అందజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# వనం వారి కృష్ణాపురం పాఠశాలలో మరమ్మతు పనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.

**ముదిగొండ, నవంబర్ 7, నీలగిరి వార్త.**



ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఈ పాఠశాల ఆవరణ ఇప్పుడు కొత్త రూపాన్ని సంత రించుకుంటోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుసిఫార్సుతో మంజూరైన నిధులతో టాయిలెట్లు, హ్యాండ్వాషింగ్ యూనిట్లు, సైన్స్ ల్యాబ్ నిర్మాణం వేగంగా కొనసాగుతోంది.ఈ పనుల పురోగతిని జిల్లా కాంగ్రెస్ నాయకుడు మల్లెల అజయ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రాల సతీష్, కన్నోజు జీవన్ తదితరులు ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సూచనలు చేశారు. భవిష్యత్‌లో పాఠశాల అభివృద్ధి కోసం మరిన్ని నిధులను సమకూర్చి పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని నాయకులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.స్థానిక ప్రజలు కాంగ్రెస్ నాయకుల చొరవను అభినందిస్తూ, పాఠశాల పునరుద్ధరణతో విద్యార్థులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు.

# కలెక్టరేట్ లో సామూహిక వందేమాతరం గీతాలాపన

## పాల్గొన్న ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 7:**

వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఈ భావనను మనసులో నిలుపుకోవాలని తెలిపారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మన తెలంగాణ పత్రిక సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు కుమారుడు %ణతీ%. రాజ్ కుమార్ వివాహము . లక్ష్మి మౌనిక వివాహం ములుగు రోడ్ లోని వజ్ర గార్డెన్స్ జరగగా. వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వందల వెంకటరమణ.ఈ కార్యక్రమం లో ఆరోగ్య శాఖ మాజీ డైరెక్టర్ శ్రీ సాంబ శివ రావు , కాశీబుగ్గ మండల అధ్యక్షుడు అపూర్వ సాయి పాల్గొన్నారు.



# దశ దిన ఖర్మ కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గోపా వరంగల్ జిల్లా ముఖ్య సలహాదారులు,వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాతృమూర్తి కీ.శే. తీగల సుగుణమ్మ ఇటీవల పరమప వదించినది.ఆమె పెద్దకర్మ శుక్రవారం ఖిలా వరంగల్ పడమరకోటలో వారి ఇంటి వద్ద జరిగింది.ఈ కార్యక్రమానికి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మోకుదెబ్బ సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, పంజాల రాజు గౌడ్ తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, వల్లుల రవీందర్ గౌడ్, పోశాల సురేష్ గౌడ్, ఉమ్మగాని గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనపూర్, గండి రమారం రిజర్వాయర్‌లో చేప పిల్లల వదిలిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ఘనపూర్ రిజర్వాయర్ లో చేపల ఉత్పత్తిని పెంచేందుకు చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా చేప పిల్లలను రిజర్వాయర్‌లో వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఈ రిజర్వాయర్ ద్వారా ఏటా సుమారు నాలుగు వందల టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుంది. దాదాపు నాలుగు కోట్ల రూపాయల విలువైన చేపలు మార్కెట్లోకి వస్తున్నాయి అని తెలిపారు.
మత్స్యకారుల ఆదాయం పెరగడం కోసం చేపలను పెంచడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు, రవాణా సౌకర్యాలు కల్పించేలా అధికారులను సూచించినట్టు తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయర్ పరిధిలో 319 మహిళా సంఘాల సభ్యులు, 700 మంది మత్స్యకార సంఘ సభ్యులు, మరో 300 మంది సభ్యత్వం కోసం అప్లై చేసుకున్నారని మొత్తం 1300 మంది మత్స్య కారులు నెలకు పదివేల రూపాయలకు పైగా సంపాదించే స్థాయికి చేరుకోవడం సంతోషకరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఆగస్టు నెలలో చేప పిల్లలను వదిలే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి, చేపల ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. నియోజకవర్గంలోని ముదిరాజుల ఆర్థిక అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే ఘనపూర్ పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 కోట్ల



రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. అందులో నాలుగు కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, ఆర్డీ ఓ వెంకన్న, జిల్లా మత్స్య శాఖ అధికారి రానా ప్రతాప్, డీపీవో, తహసీల్దార్ జిల్లా మత్స్య సహకార సంఘ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపు వాహనాల సమాచారం యాప్ లో నమోదు చేయాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.వెహికల్ షెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

చెత్త తరలింపు వాహనాల సమాచారం యాప్ లో నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బల్దియా బాలసముద్రం లో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ లో శుక్రవారం కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి షెడ్ తో పాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వాహన మరమ్మత్తుల సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త తరలింపు వాహనాల సమాచారం తోపాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలన బ్రేక్ డౌన్ అయిన వాహనాల సమాచారాన్ని కమిషనర్ అడిగి తెలుసుకొని వాటిని ఇక్కడే పార్కింగ్ చేయాలని చెత్త తరలింపు పూర్తి కాగానే మధ్యాహ్నం 2 గం.లోపు వాహనాలను వెహికల్ షెడ్ లోని ఉంచాలని మరమ్మత్తులకు గురి అయిన వాహనాలకు వెంటనే రిపేరింగ్ లు పూర్తి చేయించాలని టైర్ల పంక్చర్ ల నిర్వహణకు 3, రిపేరింగ్ లు చేయడానికి 3 సిబ్బందిని కేటాయించాలని ట్రాన్స్ఫర్ స్టేషన్లో నిర్వహణకు ప్రత్యేకంగా యాప్ ను రూపొందించడం జరిగిందని సమగ్ర సమాచారాన్ని అట్టి యాప్ లో ఇక్కడ బాధ్యతలు నిర్వహించు అధికారులు నమోదు చేయాలని సమాచార నమోదు బాధ్యత అట్టి అధికారిదేనని నిర్దిష్ట సమయం లో చెత్త సేకరణ తరలింపు వాహనాలు వెళ్ళిపోవాలని సానిటరీ సూపర్ వైజర్ లు ఇన్స్పెక్టర్ లు



ఇట్టి ప్రక్రియ ను నిరంతరం పర్యవేక్షణ చేయాలని షెడ్ ఆవరణ లో వృధాగా పడి ఉన్న స్క్రాప్ కు వెంటనే టెండర్ పిలిచి క్లియర్ చేయాలని వాహనాల ఇన్సూరెన్స్ తో పాటు వాటికి రెగ్యులర్ సర్వీసింగ్ లు చేసేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ లు రవికుమార్ మాధవి లత డిఈ రాజ్ కుమార్ సానిటరీ సూపర్వైజర్ నరేందర్ ఏ ఈ సంతోష్ కుమార్ ఐసిసిసి ఇంచార్జి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

# కివి పాఠశాలలో ఘనంగా వందేమాతర 150 వ దినోత్సవ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వందేమాతరం రచించబడి ఆలపించబడిన ఈరోజు కి 150 సంవత్సరాలు అయినందున ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు కివి పాఠశాల యందు విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం పాఠశాల పరిసర ప్రాంతాల వాళ్ళు అందరూ కలిసి ఉదయం 10 గంటలకి వందేమాతర గీతాన్ని కలసికట్టుగా ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం స్థానికులు పాల్గొన్నారు.




# వందేమాతరం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్స్ నాగపురి రాజమౌళి ,కొల్లూరు యోగానంద ఆధ్వర్యంలో.

**వందలాది మందితో కాళోజి సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భరతమాత ముద్దుబిడ్డ బకించంద్ర చటర్జీ కలం నుండి బలం నుండి వందేమాతర గీతం నేటికీ 150 సంవత్సరాలు పురస్కరించుకొని యావత్ భారత దేశంలో 150 కేంద్రాలలో మన తెలంగాణలో ఐదు ఉమ్మడి జిల్లాలలో మన వరంగల్లు ఉమ్మడి జిల్లాలో కాళోజి సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వందలాది మందితో ర్యాలీ నిర్వహించి వందేమాతర తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ నాగపురి రాజమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మన వరంగల్ జిల్లా కోకన్వీనర్ కొల్లూరు యోగానంద వందేమాతర గీతాన్ని ఆలపించినారు. ఇది కార్యక్రమంలో మాజీ మేయర్ టి రాజేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు దొంతి దేవేందర్ రెడ్డి సంతోష్ రెడ్డి వివిధ జిల్లా అధ్యక్షులు రాజయ్య యాదవ్ మంద ఐలయ్య వరంగల్ జిల్లా కన్వీనర్ బండ ప్రభాకర్ ఎంతో మంది నాయకులు విద్యార్థులు అభిమానులు పాల్గొని దిగ్విజయం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.




# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన

**వందేమాతరం గీతాన్ని ఆలపించిన.**

**జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్, జిల్లా అధికారులు ఉద్యోగులు.**

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

హనుమకొండ బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి గీతం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ గౌస్ హైదర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# వందేమాతరం 150వ వార్షికోత్సవం ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో దేశభక్తి స్ఫూర్తి

**ముదిగొండ, నవంబర్ 7, నీలగిరి వార్త.**

1875 నవంబర్ 7న బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం భారత జాతీయ గేయంగా గుర్తింపు పొందిన తరువాత శుక్రవారం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో కార్యక్రమం నిర్వహించారు. సీఐ మురళి ఆదేశాల మేరకు ఎస్సై కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొని దేశభక్తి ఉత్సాహంతో వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వందేమాతరం గేయం దేశ స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణనిచ్చిందని, ప్రతి భారతీయుడు దేశభక్తిని హృదయంలో నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తి భావనను మరింతగా పెంపొందించాలన్న సంకల్పం వ్యక్తం చేశారు.




# నవంబర్ నెలాఖరు లోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలి....

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**లిఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్**

**నీలగిరి వార్త ఖమ్మం రూరల్ మండలం..**

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం నవంబర్ నెలాఖరు లోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.
జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ను పరిశీలించారు. అనంతరం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల సజావుగా జరగాలని అన్నారు. ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో 28 వేల 800 చేప పిల్లలు విడుదల చేయాల్సి ఉన్నదని, రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాల చేప పిల్లలను శుక్రవారం నల్ల చెరువులో విడుదల చేయడం జరిగిందని, అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 38 చెరువులలో 9.5 లక్షల చేప పిల్లలు నెలాఖరు లోపు విడతల వారీగా విడుదల చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కె. రవికుమార్, ఎంపీవో శ్రీదేవి, ఫిషరీస్ మండల ఇంచార్జ్ లు నవీన్, లక్ష్మణ్, సరిత, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ అడ్వెంచర్ క్యాంప్ ట్రేనింగ్ కి ఎంపికైన గురుకుల విద్యార్థిని

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ వరంగల్ తూర్పు డిగ్రి కళాశాలలో ఏంపిసి ద్వితీయ సంవత్సరం చదువుచున్న నందిని కళాశాలలోని నేషనల్ సర్వీస్ స్కీమ్ విభాగం వారి సౌజన్యంతో జాతీయ స్థాయి సాహస శిబిరానికి (ఎంపికయ్యారు . ఈ శిక్షణ శిబిరం హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలీ వద్ద అటల్ బిహారీ వాజపేయీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్ లో పది రోజులపాటు జరగనుంది. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు అబ్బాయిలు ఐదుగురు అమ్మాయిలు మాత్రమే ఎంపికయ్యారు. వారిలో నందిని ఒకరు. నందిని తన చురుకుదనం, శారీరక సామర్థ్యం, నాయకత్వ నైపుణ్యాలతో ప్రత్యేకంగా నిలిచిందనీ. ఆమె ఈ శిబిరంలో పాల్గొనడం ద్వారా సాహసక్రీడలు, పర్వతారోహణ, శారీరక సామర్థ్యం, మరియు జట్టు మనోభావాలపై విలువైన అనుభవాన్ని పొందనుందని, ఈ విజయం నందినికే కాకుండా కళాశాలకు కూడా గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా? %ఎ%. రాధిక తెలియజేయగా వైస్ ప్రిన్సిపల్ , వ్యాయామ అధ్యాపకురాలు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్,ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు మరియు ఇతర అధ్యాపక బృందం నందినిని అభినందించారు.




# భయాన్ని చెదరగొట్టి లక్ష్యాల దిశగా!

**వ్యక్తిత్వ శిక్షణా తరగతుల్లో ముఖ్య అతిథి తుంబూరు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 7:**

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సిద్ధాంతాలు, విలువలు, స్వప్నాలు ప్రేరణగా%ొ% ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దానవాయిగూడెంలోని బాలికల గురుకులంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక వ్యక్తి ఎదిగితేనే ఒక కుటుంబం ఎదుగుతుంది కుటుంబం ఎదిగితేనే సమాజం, దేశం ఎదుగుతుంది." అని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న భయం, సందేహాలను తొలగించి, స్పష్టమైన లక్ష్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం అనే మూడు మంత్రములు జీవిత విజయానికి పునాది అని సూచించారు. కష్టాలు వచ్చినప్పుడల్లా తలవంచి వెనక్కి తగ్గడం కాకుండా, మేల్కొని ముందుకు సాగాలని ప్రేరణనిచ్చారు. కర్తవ్యబాధ్యత, క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రేమ–త్యాగాల గొప్పతనం పై తీసుకున్న పలువురు వక్తల ఉపన్యాసాలు విద్యార్థినిలను కదిలించాయి. కొంతమంది విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల గురించి మాట్లాడేటప్పుడు భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ దుర్గ, అధ్యాపక బృందం, డైరెక్టర్లు దాసరి రంజిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## ఎల్బీనగర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో తమ సొంత ఇంటి కల సహకారం అందించిన.

స్థానిక కార్పొరేటర్ ఎం.డి పురా?న్ ను శాలువాతో సత్కరించిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ 21 డివిజన్ ఎల్బీనగర్‌లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఎల్బీనగర్‌కు చెందిన పాశికంటి రాధికకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. 21 డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ పురా?న్ సహకారంతో పనులు ప్రారంభించారు. ఆగస్టులో మొదటి బిల్లు, సెప్టెంబర్ నెలలో రెండు, మూడవ బిల్లులు విడుదల చేశారు. మొత్తంగా ఇప్పటి వరకు రూ.4 లక్షలు పాశికంటి రాధిక బ్యాంకు అకౌంట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జమ చేసింది. శుక్రవారం ఎల్బీనగర్‌లో రాధిక ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి కార్పొరేటర్ పురా?న్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కార్పొరేటర్ పురా?న్ సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన మాకు సొంత ఇంటి కల సకారం అయిందని లబ్ధిదారులు పాశికంటి రాధిక రమేష్ దంపతులు ఆనందం వ్యక్తం చేయడంతోపాటు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ పురా?న్ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వందేమాతరం స్ఫూర్తి మంత్రం

డాక్టర్ శ్రీధర్ సుమన్ డీఐఈఓ .

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వందేమాతర గీతం ఆవిష్కరించి 150 సంవత్సరాల సందర్భంగా ఏవీవీ కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సామూహిక వందేమాతర గీతాలపన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్సుమన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో వందేమాతర గీతం స్ఫూర్తి మంత్రంగా పని చేసిందని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న నవంబర్ 7 వ తేదీన పూర్తి గీతాలాపన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా ఏవీవీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు వందేమాతర గీతం పూర్తి గీతం యొక్క భావాన్ని తెలియజేసారు. భారతీయుల్లో దేశభక్తిని, స్ఫూర్తి ప్రదాయకమైన భావాలతో కూడిన వందేమాతర గీతం ప్రజలందరిలో ఐకమత్యానికి దోహద పడిందని అన్నారు. గీతాలాపన అనంతరం వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. వందేమాతర గీత విశిష్టతను విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏవీవీ కళాశాలల ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, హై స్కూల్ ఇన్చార్జి వాసుదేవులు అధ్యాపకులు వీరేశలింగం, చండీశ్వర్ రాజశేఖర్, భాస్కర్, డాక్టర్ విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి అధ్యాపకులు ప్రోగ్రాం అధికారి శ్రీనివాస రావు, అర్చన, సరోజ,జి శ్రీనివాస్, పీడీ గోపి నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన

పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం గీసుగోండ మండలంలోని బొడ్డు చింతలపల్లి, చంద్రయ్య పల్లి, అనంతరం, కొమ్మల, విశ్వనాథపురం గ్రామాలలో సి ఆర్ ఆర్,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టనున్న 33 లక్షల 59వేల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## ప్రపంచ చరిత్రలో అక్టోబర్ విప్లవం స్ఫూర్తిదాయకం

మానవ అభివృద్ధికి మతోన్మాదం ఫాసిజం ఎంతో ప్రమాదకరం.

రష్యన్ విప్లవ వార్షికోత్సవ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు ప్రత్యామ్నాయ సమ సమాజాన్ని ఆచరణలో నిరూపించిన రష్యన్ అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో ఎంతో ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో మతోన్మాదం యుద్దోన్మాదం ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శుక్రవారం ఎంసిపిఐ(యు) నగర కమిటీ ఆధ్వర్యంలో రష్యన్ అక్టోబర్ విప్లవ 108వ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద పాసిజం కు వ్యతిరేకంగా కామ్రేడ్ ఎగ్గెని మల్లికార్జున్ అధ్యక్షతన వరంగల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దాపురం రమేష్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద దోపిడీ విధానాలకు నిరంకుశత్వ, నియంతృత్వ పాలనలకు ప్రత్యామ్నాయంగా కార్మిక రాజ్యాన్ని స్థాపించి శ్రామికులకు అండగా నిలిచిన రష్యన్ విప్లవం ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిందని అన్నారు. సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించే భూ పంపిణీ, కార్మిక, మహిళా హక్కులను సంపదలను అందరికీ సమానంగా దక్కేలా చేసి సమ సమాజం వైపు అడుగులు వేసి వేగుచుక్కలా నిలిచిందని అన్నారు. వివిధ ప్రాంతాలుగా విడిపోయి ఉన్న రష్యాను ఐక్యం చేసి శాంతిని నెలకొల్పి సోషలిస్టు రష్యాగా ఏర్పడి ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో ప్రపంచంలో పెరిగిపోతున్న యుద్ధోన్మాదానికి సామ్రాజ్యవాద నియతృత్వానికి మతోన్మాద దోపిడీ పద్ధతులకు వ్యతిరేకంగా శ్రామికులంతా ఐక్యంగా ఎర్ర జెండా పట్టుకుని పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దేశంలోని పెట్టుబడుదారి మతోన్మాద దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా నిలబడి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరిచే విధంగా కృషి జరగాలని ఎం సి పి ఐ (యు) ప్రయత్నిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో దారులు చీలి ఉన్న కమ్యూనిస్టులను ఒక్కటి చేసేందుకు దేశంలోని కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరిపి వర్గ సామాజిక జెమిలి పోరాటాలను ఉధృతం చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని అన్నారు. అందులో భాగంగానే ఈనెల 7వ తేదీ నుండి 17 వరకు అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద దోపిడీ విధానాలను నిరసిస్తూ సభలు సమావేశాలు జరుపుతున్నట్లు రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు, మహమ్మద్ మెహబూబ్ పాషా, పరిమళ, గోవర్ధన్, రాజు నగర నాయకులు మాలి ప్రభాకర్, మాలోత్ ప్రత్యూష, తాటికాయల రత్నం, సింగారపు దాస్, పోలేపాక రవీందర్, కలకోటి శ్యామ్, సునీత, దామెర రమేష్ లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శత జయంతి ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయండి

ఈనెల 12,13 తేదీలలో జరుగు జన సేవాదళ్ శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయండి.సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం శివనగర్ తమ్మెర భవన్ లో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల సమావేశం ఎండి అక్బర్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా హాజరై మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి పోరాడిన చరిత్ర సిపిఐది అని, భారత దేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించి నటువంటి పార్టీ సీపీఐ అని, స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం, భూ సంస్కరణలు అమలు కోసం, పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టి చాకిరి విముక్తికై, బానిసత్వానికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, దున్నేవానికే భూమి నినాదంతో దొరల గడిలను బద్దలు కొట్టి, పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐ దన్నారు. అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని అన్నారు. సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు జరుగు బస్ జాత 19వ తేదీన వరంగల్ రావడం జరుగుతుంది ఈ సందర్భంగా పోచమ్మ మైదాన్ సెంటర్లో కార్నర్ మీటింగ్ ఉంటుందని ఈ మీటింగ్ ను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈనెల 21,22 తేదిలో జరుగు వరంగల్ జిల్లా జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




శత జయంతి ఉత్సవాల సందర్భంగా జరుగు జనసేవా దళ్ కవాత్ విజయవంతం కోసం ఈ నెల 12 13 తేదీలలో అజంజాహి మిల్ గ్రౌండ్లో జనసెవాదళ్ శిక్షణ శిబిరం ఉంటుందని దాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మేడిది అశోక్ ను పార్టీ ప్రజా సంఘాల బాధ్యతలనుండి ప్రాథమిక సభ్యత్వాన్ని తొలగించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్ సంఘీ ఏలేందర్ బుస్స రవీందర్ తోట చంద్రకళ వీరగొని శంకరయ్య, కందిక చెన్నకేశవులు,యాకయ్య చింతకింది కుమారస్వామి, ల్యాదల్ల శరత్, యాకాంబ్రచారి జన్ను రవి,దామెర కృష్ణ,మస్క సుధీర్ తాళ్లపల్లి రహేల జాన్ పాల్ చిట్యాల సువర్ణ విజయ తదితరులు పాల్గొన్నారు.

## సిపి కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించిన

పోలీసు అధికారులు సిబ్బంది.

వందే మాతరం జాతీయ గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది వందే మాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమం అడిషనల్ డిసిపి లు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్ తో పాటు ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు ఇతర పరిపాలన, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ గీతం ఆలపించి

కాళోజి విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ.

ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జాతీయ గీతం వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఐక్యత, బాధ్యత, దేశభక్తి పెంపొందించడానికి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ గీతం ఆలపించి అనంతరం కాళోజి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు దేశభక్తిని చాటుతూ ర్యాలీని నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న లిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఈ ర్యాలీలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ బలరాం,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణ రెడ్డి , జనగాం జిల్లా అధ్యక్షులు సౌడా రమేష్ , రాజేశ్వర్ రావు, కార్పొరేటర్లు చాడ స్వాతి , వాసంతి , రావుల కిషన్ , బీజేపీ నాయకులు శ్రీ బన్న ప్రభాకర్ , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## బయోగ్యాస్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచండి

నగర మేయర్ గుండు సుధారాణి.

కమిషనర్ తో కలిసి బయోగ్యాస్ ప్లాంట్ పరిశీలన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బయోగ్యాస్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల బయోగ్యాస్ విద్యుత్ ప్లాంట్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ అధికారులను ప్లాంట్ నిర్వహణ తీరును అధికారులను ఆడిన క్రమం లో ప్లాంట్ సామర్థ్యం రెండు టన్నులు అని ప్రస్తుతం 1.5 టన్నుల సామర్థ్యంతో నిర్వహిస్తున్నామని ఈ ప్లాంట్ నుండి కార్యాలయం లోగల పాత భవనం లోని మొదటి అంతస్తుకు ఈ ప్లాంట్ నుండే విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలుపగా ప్లాంట్ సామర్థ్యాన్ని 2 టన్నుల కు పెంచాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## ముదిగొండ మండల తుర్కకాశ సంక్షేమ సంఘం కమిటీ ఏర్పాటు

షేక్ అబ్దుసలాం ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎంపిక.

ముదిగొండ, నవంబర్ 7, నీలగిరి వార్త:

తెలంగాణ తుర్కకాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఇమామ్ ఆధ్వర్యంలో ముదిగొండ మండల కమిటీని బాణపురం గ్రామంలో ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా షేక్ అబ్దుసలాం ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ నాగుల్మీరా, ఉపాధ్యక్షుడిగా షేక్ బడేమియా (బొమ్మన్), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ ఫిరోజ్ బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా షేక్ సొందు, షేక్ హుస్సేన్, షేక్ అలావుద్దీన్, షేక్ ఇస్మాయిల్, సయ్యద్ అబ్దుల్ రహమాన్, సయ్యద్ అబ్దుల్ కరీం లు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ అబ్దుసలాం మాట్లాడుతూ, తుర్కకాశాల అభివృద్ధి కోసం సంఘం మార్గదర్శకత్వంలో సమగ్రంగా కృషి చేస్తానని తెలిపారు. సమాజం అభివృద్ధికి ప్రతి సభ్యుడు కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.



# పెండింగ్ ఫీజు బకాయిలు వచ్చేవరకు ఉద్యమిస్తాం

- విద్యారంగ సమస్యల పరిష్కారంలో

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహి ంచడం జరిగింది.లక్షలాదిమంది విద్యార్థులకు సంబంధించిన ఫీజుబకాయలు చెల్లించక పోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు యాజ మాన్యాలు విద్యార్థులు గురవుతున్నారని, రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా కళా శాల యాజమాన్యాలు బంద్ ను నిర్వహిస్తున్నాయని,నేటితో నాలుగో రోజుకు చేరుకోవడం జరిగిందని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ లో ఉన్న పూర్తి బకాయాలను చెల్లించి న్యాయం చేయాలని అన్నారు. పెండింగ్ ఫీజు బకాయలు వచ్చేవరకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వము విద్యారంగా సమస్యలను పరిష్కరిం చడంలో పూర్తిగా విఫలం కావడం జరిగిం దని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్య




క్షుడు నాగరాజు,బివిఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముధాం అరుణ్,బివిఎమ్ పట్టణ ఇన్చార్జి బుల్లెట్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు రాహుల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## రామరెడ్డి పట్టణంలోని ఎస్.సి కాలనీలో రూ.40 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన:

ఎమ్మెల్యే మదన్ మోహన్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

రామరెడ్డి పట్టణంలోని ఎస్.సి కాలనీలో రూ.40 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేసారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కాలనీలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి, సిఆర్ఆర్ నిధుల ద్వారా రూ.40 లక్షలు మంజూరు చేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి, వేగంగా పరిష్కరించినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు.సభలో మాట్లాడిన ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, "రామరెడ్డి మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గ్రామాల్లో సీసీ రోడ్లు, గంగమ్మ వాగు పై వంతెన, రామరెడ్డి రామాలయ దేవస్థానం, కలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది. ప్రజల ఆశీస్సులతో రామరెడ్డి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## లక్ష్మాపూర్ ఎంపీయూపీఎస్ పాఠశాల సందర్శన:

హాజరు, విద్యా ప్రాముఖ్యతపై అవగాహన!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ ఎంపీయూపీఎస్ (మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల) ను సందర్శించిన ఎంపీడీవో తాహెరా బేగం , ఎంపీఓ అతినరపు ప్రకాష్. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు. హాజరు పెంపునకు ఆదేశం విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క విద్యార్థి కూడా బడికి డుమ్మా కొట్టకుండా చూడాలని సూచించారు.తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలు: విద్య ప్రాముఖ్యతపై తల్లిదండ్రులలో అవగాహన కల్పించేందుకు తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలు (పిటీఎం) తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశాల ద్వారా విద్య యొక్క విలువను వారికి తెలియజేయాలని పేర్కొన్నారు.




## మలవత్ పూర్ణ తండ్రి అంత్యక్రియలో పాల్గొన్న గడ్డం ఇందు ప్రియా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అత్యంత పిన్న వయస్సులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి ప్రపంచ రికార్డు సృష్టించిన మలావత్ పూర్ణకు పితృవియోగం కలిగింది. ఆమె తండ్రి మలావత్ దేవీదాస్(50) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. గత కొంతకాలంగా కామారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కోమాలో ఉన్న ఆయన ఇవాళ ఉదయం కన్నుమూశారు. అంత్యక్రియలు సాయంత్రం ఆయన స్వస్థలం నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పాకాల గ్రామంలో నిర్వహించారు. ఆయన పవిత్ర ఆత్మ శాంతికి చేకూరాలని కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా కోరారు.. ఈ సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొని మాలావత్ పూర్ణ తండ్రి కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనదే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు రణ నినాదంలా నిలిచింది వందేమాతరం. బంకిమ్చంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ.స్ఫూర్తితో నడిపించింది. స్వాతంత్ర సమరయోధులకు మనోబలాన్ని ఇచ్చింది. బ్రిటిషర్లను వందేమాతరం అనే మాటే భయపెట్టింది. భారతీయుల నోట మంత్రంలా మారిన వందేమాతరాన్ని పలికితే జైళ్ల పాల్జేశారు. వందేమాతరం ఆలపించినా, విన్నా నరనరాన దేశభక్తి నిండుతుంది, ఒళ్ళు పులకరిస్తుంది. బంకిమ్ చంద్ర ఛటర్జీ మన జాతికి అందించిన ఆ గేయంలో ఉన్న శక్తి అది.పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావితరాలకు ఘనంగా తెలియచేయాలి. ఈ గేయం శుక్రవారం.నాటికి 150 ఏళ్ళు పూర్తి చేసుకొంటుంది. దేశవ్యాప్తంగా నిర్దేశిత సమయంలో పాఠశాలలు, గురుకుల పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలను, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఇదంతా దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి బుర్మ, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రుల బృందం వందేమాతరం గేయాన్ని ఆలపించారు.







## "వందేమాతరం" స్ఫూర్తిని రగిలించిన ఎంపీడీవో తాహెర బేగం! ఎంపీఓ ప్రకాష్

150వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

వందేమాతరం 150వ వార్షికోత్సవంజాతీయ గీతం వందేమాతరం రచించి 150వ వార్షికోత్సవం సందర్భంగా, ఎల్లారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహెరా బేగం, ఎంపీఓ అతినరపు ప్రకాష్, నాయకులు ఏగుల వెంకన్న, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిలో జాతీయ స్ఫూర్తి!

వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఐదో వార్డ్ లో జాతీయ గీతాలాపన చేసిన విద్యార్థులు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

గండిమాసానిపేట్ ఎంపీపీఎస్ లో విద్యార్థుల దేశభక్తి గానంవందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 5వవార్డు, గండిమాసానిపేట్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక మరియు సహోపాధ్యాయులు వెంకటయ్య గారి పర్యవేక్షణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం యువతరంలో జాతీయ స్ఫూర్తిని, దేశభక్తిని పెంపొందించింది.



## వందేమాతరం 15వ వార్షిక వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా

బల్దియా కౌన్సిల్ హాల్లో వందేమాతర గీతాలాపన చేసిన, మేయర్ కమిషనర్, అధికారులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వందేమాతరం 150 వార్షిక వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వందేమాతర గీతాన్ని ఆలపించిన నగర మేయర్ గుండు సుధారాణి ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ సమ్మయ్య ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ రవి కుమార్ జే ఏ ఓ సరిత సూపరింటెంట్ ఆనంద్ డిఈ లు ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్లో జరిగిన శుభకార్యాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన

వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం శుభకార్యములో భాగంగా స్వర్ణ మరకత విశ్వేశ్వర ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యంలో పాల్గొని. ఆంధ్ర జ్యోతి జర్నలిస్ట్ సీనియర్ కోరుకొప్పుల నరేందర్ గౌడ్ పుత్రుని వివాహ శుభకార్యంలో మన తెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ కుర్మ వెంకటేశ్వర్లు పుత్రుని వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.







## వివాహ వేడుకల్లోనూ వందేమాతర గీతం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని రంగశాయి పేటకు చెందిన కానిస్టేబుల్ గోగికార్ శ్రీకాంత్, లక్ష్మిసాయి ల వివాహం శుక్రవారం జరిగింది. ఈ క్రమంలో వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు వివాహ వేడుకల్లో సామూహిక వందేమాతర గీతాలాపన చేసి దేశభక్తిని చాటారు. ప్రతీ ఒక్కరు హక్కులను పొందినట్లే ప్రాథమిక విధులను అదేశిక సూత్రాలను పాటించాలనే ఉద్దేశ్యంతోనే వివాహ వేడుకల్లో వందే మాతరం పాడించామని పెళ్ళిపెద్దలు తెలిపారు. వివాహ వేడుకల్లో దేశభక్తితో చేపట్టిన కార్యక్రమం పట్ల పలువురు అధికారులు, ప్రముఖులు అభినందలు తెలిపారు.



## మాదాసు సంజీవ్ నాయకుడు అరెస్టు

బీసీ జేఏసీ నాయకుల ముందస్తు అరెస్టులు

**కరీంనగర్ నీలగిరి వార్త.**

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ సందర్శనకు రానున్న గవర్నర్‌ను అడ్డుకుంటామని ప్రకటించిన బీసీ జేఏసీ నాయకులు గురువారం అంబేద్కర్ చౌరస్తాలో నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ విషయం గమనించిన పోలీసులు నాయకులను ఆక్రమ అరెస్టు చేసి నిర్బంధించారు. మా ప్రయాణం.ఇంకా ఎన్నాళ్లు మా బీసీలకు న్యాయం దక్కదు? 136 కులాల హక్కుల కోసం రాబోయే రోజుల్లో దేనికైనా సిద్ధంగా ఉన్నాం. రాజ్యాధికారాన్ని సాధించేవరకు మా పోరాటం కొనసాగుతుంది.



# మాతృభూమికి వందనం - తుంగపిండి రాజలింగు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తుంగపిండి రాజలింగు అధ్వర్యంలో వందేమాతరం గీతానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా గీతా ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతు వందేమాతరం అంటే మాతృభూమికి నమస్కరించడం అని నాడు లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని రగిలించిన నినాదం వందేమాతరం అని అన్నారు. ఆంగ్లేయుల పాలనలో బానిసత్వంలో మగ్గుతున్న భారతీయుల మనసుల్లో స్వాతంత్ర్యం కోసం ఆశను పెంచిన నినాదం అని 150 యేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా వందేమాతరం గీతా ఆలాపన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 7. 1875న బహిమ్ చంద్ర చటర్జీ గీతాన్ని స్వరపరిచి దేశానికి అందించారని జనవరి 24, 1950లో జాతీయ హోదాను కల్పించారు అని అన్నారు. ఏడాది పాటు ఈ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ప్రపంచ దేశాలలో ఈ వేడుకలు జరుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఉపఎన్నికల సంగ్రామం: జూబ్లీహిల్స్ బీజేపీ వ్యూహ రచనలో కీలక పాత్ర వహించిన డా. పైడి ఎల్లారెడ్డి!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వ్యూహ రచనపై పూర్తిస్థాయి దృష్టి సారించింది. ఈ మేరకు రెహమాత్ నగర్‌లో బీజేపీ ఓటర్ల కార్యశిలా జాబితాపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కీలక సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాబోయే ఉపఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఓటర్లను చేరుకోవాల్సిన విధానాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. డా. పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త శ్రమించాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీజేపీ అధికార ప్రతినిధి హైమరెడ్డితో పాటు పలువురు ముఖ్య బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలకు బూత్ స్థాయి నుంచే శిక్షణ ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో లింగంపేట్ బిజెపి నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



# అంతర్జాతీయంగా రెండో స్థానంలో వందేమాతరం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య పాల్గొని వందేమాతరం గీతం ఆలాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మన జాతీయ గీతం అంతర్జాతీయంగా రెండో స్థానంలో ఉందని అన్నారు. నేడు దేశవ్యాప్తంగా వందేమాతరం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ డీ.జీ.ఎం ఈ %ఁ% ఎం బాలాజీ భగవతి, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, డి.వై మేనేజర్, ఐ.టి రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ మృతి పై ఫిర్యాదు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని అనారోగ్యంతో వివాహిత గుడికందుల పద్మ మృతి చెందరు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పద్మను గురువారం రాత్రి కుటుంబ సభ్యులు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ పద్మ కన్నుమూసినట్లు పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతి పై మృతురాలి సోదరుడు సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ సమక్షంలో శుక్రవారం శవ పంచనామా నిర్వహించారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్ పై ఉచిత శిక్షణ

## బాలికలకు ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మహిళల పై జరుగుతున్న దాడులను గుర్తించిన ప్రభుత్వం బాలికలకు ఆత్మరక్షణలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు మార్షల్ ఆర్ట్స్ పై శిక్షణ కల్పించే చర్యలు చేపట్టింది. సమగ్ర శిక్ష అబియన్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాణి లక్ష్మీ బాయి.ఆత్మరక్షణ నైపుణ్యం లో బాగంగా గర్ల్స్ సల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం అమలు చేస్తోంది.రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వారి అధ్వర్యంలోతైక్వాండో, కరాటే, కుంగ్ ఫూ పై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూరభ గాందీ పాఠశాల, జూనియర్ కళాశాల లో ఈ శిక్షణా నెల రోజుల పాటు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. శుక్రవారం అనకాపల్లి జిల్లా సబ్బవరం కెజిబివినుండి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. యస్ యస్ ఎ, రాజీవ్ విధ్య మిషన్ ( ఆర్ వి యమ్) గర్ల్ చైల్డ్ డవలెఫ్ మెంట్ అదికారి జెమీమా, మండల విద్యా అదికారి రవింద్ర ఈ కార్యక్రమాన్నిప్రారంబించారు. ముఖ్య అతిథులుగా రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ ఫౌండర్ లక్ష్మి స్వరాజ్యం మేడం,ఓంగోలు రవి మాష్టారు పాల్గొనగా ప్రిన్సిపల్ ఎ మృధులా,విశాఖపట్నం జిల్లా తైక్వాండో వైస్ ప్రెసిడెంట్, ఉమ్మడి జిల్లా ఇన్ చార్జ్ పల్లం మురళికృష్ణ. జిల్లా ఇన్ చార్జ్ చవల చంద్ర శేఖర్,సబ్బవరం కరాటే మాస్టర్ బి వి అప్పరావు, కూంగ్ ఫూ కోచ్ షేక్ హుషేన్,తులసి రావు, నాగారాజు లు కె జి బి వి సిబ్బంది పాల్గొన్నారు




# నిజాయితి నిబద్ధతకు ఘన సన్మానం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో విధులు నిర్వహిస్తు బదిలీ పై భూపాలపల్లికి వెళ్తున్న పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ ను గిరిజన సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సి.ఇ.ఆర్ క్లబ్ వేదికగా శుక్రవారం సాయంత్రం మందమర్రి ఏరియా సింగరేణి గిరిజన సంక్షేమ సంఘం నాయకులు అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. కరీంనగర్ జిల్లా మంథని మండలంలో పుట్టిన శ్యాంసుందర్ ఉన్నత చదువులు చదివి సింగరేణిలో కొలువు పొందారు. ఉద్యోగి స్థాయి నుంచి ఏరియా పర్సనల్ మేనేజర్ వరకు తన ప్రయాణం ఆదర్శప్రాయం. శ్యాంసుందర్ తండ్రి సింగరేణి మాజీ ఉద్యోగి కావడం సింగరేణి ప్రాంతంతో తనకు ఉన్న అనుబంధంతో సంస్థలో ఉద్యోగం సాధించేలా చేసింది. ఎనిమిదేళ్లుగా ఉద్యోగి నుండి అధికారిగా మందమర్రిలో విధులు నిర్వహించిన శ్యాంసుందర్ నిజాయితి నిబద్ధతకు ప్రతిబింబంగా నిలిచారు. అహం దర్పం అనే పదాలకు తన డిక్షనరీలో స్థానం ఇవ్వని శ్యామ్ సుందర్ మనసున్న మనిషిగా కార్మికులు కార్మిక ప్రాంత ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. జీఎం కార్యాలయ పర్సనల్ డిపార్ట్మెంట్ పి.ఏ రాజలింగు, సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ వాంక్ డోత్తు శివ, సెంట్రల్ కమిటీ ఆర్గనైజ్ సెక్రటరీ జరపల ప్రేమ్ లాల్, ఏరియా సెక్రటరీ ఆంగోతు రవికుమార్, బి రాజేందర్ నాయక్, బి. నాగేశ్వరరావు నాయక్, బద్రు నాయక్, రవి నాయక్, బాసు నాయక్, శ్రీను నాయక్, దేవిలాల్ నాయక్, ఆంగోతు రవికుమార్ లు సన్మానించారు.



# వైద్య విద్య పరిరక్షణే వైసిపి ధ్యేయం

## మాజీ మంత్రి గుడివాడ అమర్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అప్రజాస్వామిక విధానాలతో వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటు పరం చేయాలని తలంపును వ్యతిరేకిస్తూ విద్యా పరిరక్షణ ధ్యేయంగా వైసిపి పోరాటం చేస్తుందని మాజీమంత్రి చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి గుడివాడ అమర్నాథ్ అన్నారు. పట్టణంలో శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాలలను పి.పి.పి. పద్ధతిలో ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణను మాజీ మంత్రి అమర్ ప్రారంభించారు. స్థానిక కొత్తూరు జంక్షన్ లో దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థులు స్థానికులు వైసిపి అభిమానులు ప్రజలచే కోటి సంతకాల సేకరణను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎంపీపీ గాడి కాశమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, నియోజకవర్గం పర్యవేక్షకులు దంతులూరు దిలీప్ కుమార్, అనకాపల్లి ఇంచార్జ్ బొడ్డేడ ప్రసాద్, పల్లా నర్సింగరావు, బొడ్డేటి సూర్యనారాయణ, మూడేడ్ల శంకర్రావు, అంకుపాలో సర్పంచ్ నాగులపల్లి (చందు) రాంబాబు, దొండా రాంబాబు, దేవరపల్లి వెంకట సత్యనారాయణ (సత్య), పుల్లేటి వెంకటేష్, పందిరి శ్రీను, బగ్గు శ్యామల, ఎంపీటీసీ అరుణ, గూనూరు రాజు, బొడ్డు శ్రీరామ్మూర్తి, పుత్రేవు శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిలో హోటల్ ప్రారంభోత్సవం: కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

హోటల్ ప్రారంభోత్సవ వేడుకలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాఠకుల వినోద్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు గోపికృష్ణ, సుఖేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.కొత్త హోటల్ యజమానులను వారు అభినందించారు. వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని, ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.









# వందేమాతరం గేయానికి 150 సం, పూర్తి...

## భారతదేశనికే ఇది గర్వ కీర్తి. ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి...

**ఎమ్మిగనూరు, నవంబర్ 7 (నీలగిరి వార్త)**

ఎమ్మిగనూరు:భారత స్వాతంత్ర్య ఉద్యమంలో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయినందుకు భారతదేశనికి ఇది గర్వకారణమని, ప్రధాని నరేంద్ర మోది పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన వందేమాతరం జాతీయ గేయాలాపనలో భాగంగా ఎమ్మిగనూరు స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి జాతీయ గేయాన్ని ఆలపించారు. నేటి నుంచి ఈ ఏడాది పాటు దేశమంతా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# గోవాడలో ఉచిత మెగా వైద్య శిబిర

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలం లోని గోవాడ మేజర్ పంచాయతీ కార్యాలయంలో చోడవరం లోని శ్రీ వివేకానంద జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వివేకానంద జూనియర్ కళాశాలలో చదువుతున్న ఎం.పి.హెచ్.డబ్ల్యూ., ఎం.ఎల్.టి. విద్యార్థులు ఆధ్వర్యంలో సుమారు 150 మందికి పైగా ప్రజలకు ఉచితంగా బరువు, బీపీ, (డయాబెటిస్) షుగర్, హెమోగ్లోబిన్ మరియు పల్స్ పరీక్షలు నిర్వహించి, వారికి మందులు తో పాటు ఆరోగ్య సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏడువాక లక్ష్మణ్ కుమార్, ఏ.ఎం.సి. అధ్యక్షులు అల్లం మాధవి రామ అప్పారావు, కో ఆపరేటివ్ బాంక్ అధ్యక్షుడు ఏడువాక అర్జునరావు, ఏ.ఎం.సి. మాజీ అధ్యక్షుడు ఏడువాక వెంకట సత్యా రావు, గొల్లవెల్లి రమణ, వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామారావు, బాబు రాజు, విద్యార్థి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పూసర్ల సంతోష్ కుమార్, వి. అర్జునరావు, సూపర్ పార్టీ కోఆర్డినేటర్ మేడిశెట్టి శంకర్రావు, దాడి పరదేశి నాయుడు, రమ్యశ్రీ, జ్యోతి పాల్గొన్నారు.



# 150 వసంతాల జాతీయ గీతానికి ఘన నివాళులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయులలో దేశ భక్తి జ్వాలలు రగిలించిన 'వందేమాతరం' గేయం నేటితో 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వందేమాతరం జాతీయ గీతాలపన చేసి, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. 1875 నవంబర్ 7న బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గేయం తొలిసారిగా ఆయన రాసిన ప్రసిద్ధ నవల 'ఆనంద్ మఠ్'లో ప్రచురితమైందని, అప్పటి నుండి ఇది భారతీయులలో జాతీయాభిమానానికి ప్రతీకగా నిలిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. దేశ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకోవాలని, జాతీయ గీతాల పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని విద్యార్థులకు యువతకు తెలియజేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతరం జాతీయ గీతాలాపన చేసి గౌరవ వందనం సమర్పించారు.



# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## డాక్టర్ మున్నంగి నాగరాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డాక్టర్ మున్నంగి నాగరాజు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నవంబర్ 17 న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపు నిచిన్నట్లు ఆయన తెలిపారు.శుక్రవారం చోడవరంలోని నూకాంబిక కళ్యాణ మండపం లో జరిగిన ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యలక మల్లిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ మున్నంగి నాగరాజు గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగింద నీ తెలిపారు.ఈ దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలన్నారు.జరిగిన దాడి మీద చీఫ్ జస్టిస్ గవాయి స్పందన అత్యంత హుందాతనంతో ఉందన్నారు.దళితులు ఉన్నత స్థానాల్లో కూర్చోవడం కొంత మందికి గిట్టడం లేదు అందుకే ఈ దాడికి తెగ పడుతున్నారు ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదు దేశ న్యాయవ్యవస్థ మీద ప్రజాస్వామిక స్ఫూర్తి మీద అన్నిటికన్నా ప్రధానంగా రాజ్యాంగ మీద జరిగిన దాడిగా అభివర్ణించారు. రాజ్యాంగం వల్లనే ఈ దేశంలోని దళిత వర్గాలు స్వేచ్ఛ స్వాతంత్రం గౌరవం గుర్తింపును సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. అందువల్ల భగవద్గీత బైబిల్ ఖురాన్ కన్నా రాజ్యాంగమే మాకు ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కంటే ముందు దళితుల ను పశువుల కన్నా హీనంగా ఈ సమాజంలో చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనుషులుగా గుర్తించబడ్డాం అని తెలిపారు.అనంతరం ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ మాట్లాడుతూ ఆ రాజ్యాంగం వల్లనే గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కాబడ్డారు .అది జీర్ణించుకోలేకనే ఈ దాడి కి పాల్పడ్డారని తెలిపారు.అందువల్ల ఈ దాడిని సీరియస్ గా తీసుకొని నిందితుల మీద కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి చట్టపరంగా కేసులు నమోదు చేసి నిందితులను శిక్షించాలని కోరారు. నిందితుడు బూటు విసిరి వేయడాన్ని తేలికగా తీసుకోవద్దని, బూటు కాకుండా అతని చేతిలో మరేదైనా మారనాయుధం ఉంటే ఈ దాడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చున్నారు. పత్రికల్లో వచ్చిన వార్తలను అలాగే ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమైన కథనాలు చూసి సుమోటోగా న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ కేసులు నమోదు చేస్తున్నాయనీ,అయితే దేశ ప్రజలందరూ ఖండిస్తున్న చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనలో కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దు అని పేర్కొన్నారు.గవాయి ఖర్జూరహో విష్ణుమూర్తి విగ్రహ విషయంలో చేసిన వ్యాఖ్యల మీద వివరణ ఇచ్చినప్పటికీ కూడా కావాలనే దాడి చేయడం జరిగిందన్నారు.ఇవే వాక్యాలు ఏ ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తి చేసి ఉన్నట్లయితే ఈ దాడి జరిగి ఉండేది కాదన్నారు.గతంలోనూ బాబ్రీ మసీదు కేసులోనూ రాముడు జన్మస్థలం మీద ఉన్నత వర్గాల చెందిన న్యాయమూర్తులు తీవ్ర వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి అయినప్పటికీ కూడా వారి విషయంలో ఎవరు కనీసం విమర్శకూడ చేయలేదు. శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళలకు ప్రవేశం కల్పిస్తూ తీర్పు వచ్చింది. ఆ తీర్పును మత విశ్వాసాల ఆధారంగా చూసుకుంటే విరుద్ధమైనప్పటికీ రాజ్యాంగ ప్రకారం చట్టపరంగా సరైన తీర్పుగా ఉంది కానీ ఆ తీర్పు ఇచ్చింది కూడా ఉన్నత వర్గాలకు న్యాయమూర్తులు కనుక ఎవరు విమర్శ చేయలేదని తెలిపారు.చీఫ్ జస్టిస్ గవాయిపై దాడిని నిరసిస్తూ జాతీయస్థాయిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 17 న ఛలో ఢిల్లీ కి పిలుపునిచిన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి ,విశాఖ జిల్లా ల నుండి ఢిల్లీకి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల మాజీ ఇంచార్జ్ తత్తరమూడి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యలక మల్లిబాబు, జిల్లా ఇన్చార్జి పోసుపల్లి వెంకట్రావు, మహాజన సోషలిస్ట్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఏలుసూరి ఘాటీలు కొల్లి చిన్న అప్పారావు, ఎంఈఎఫ్ అధ్యక్షులు నీటి పల్లి ముత్యాలరావు, ఖండేలా వెంకట్రావు, మోర్తా శ్రీనివాసరావు,కాకినాడ కనకేశ్వరరావు, గంపల చినరాజు,రవణమ్మ,మంజూర్ దీపక్, రాజశేఖర్, మంజేటి రాజు, మారేడు గుడి సతీష్, పాల్గొన్నారు.




# అక్రమార్కులకు ఆదాయం కల్పిస్తున్న అవెన్యూ ప్లాంటేషన్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అధికారుల అనాలోచిత నిర్ణయం పుణ్యమా అని ప్రభుత్వ ఆస్తులు దుర్వినియోగం పాలవుతున్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి నాటిన పచ్చదనం కాస్త అక్రమార్కులకు వరంగా మారింది. స్వార్థపూరిత వ్యాపారులకు జేబులు నింపుతున్న సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో అవెన్యూ ప్రాంటేషన్ లో భాగంగా రోడ్లకు ఇరువైపులా లక్షాధి రూపాయలు వెచ్చించి మొక్కలు నాటి వాటికి సంరక్షణ చేసి అవి పెరిగే విధంగా చర్యలు చేపట్టిందే ప్రభుత్వం. అయితే ఇటీవల ఆర్డిఎస్ఎస్ పథకంలో భాగంగా విద్యుత్ స్తంభాలు వేస్తుండడంతో విద్యుత్ కాంట్రాక్టర్ విద్యుత్తు లైను కింద ఉన్న చెట్లను కాస్త నరికి వేస్తున్నారు. అయితే కాంట్రాక్టర్ ఆ చెట్లను వ్యాపారులకు విక్రయిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. దీంతో చెట్లు నరికిన వెంటనే అక్రమార్కులు కాస్త ఆ చెట్లను ట్రాక్టర్లలో వేసి తరలించకపోతున్నారని పలువురు బాహటంగా చెబుతున్నారు. అయితే ఈ చెట్లను విద్యుత్ కాంట్రాక్టర్ విక్రయి స్తున్నారని దాంతో కొనుగోలుదారు చెట్లను నరికిన వెంటనే తరలించకపోతున్నారని ఆరోపణలు లేకపోలేదు. అవెన్యూ ప్లాంటే షన్ కోసం వెలుగు అటవీ శాఖ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షాధి రూపాయలు వెచ్చించి రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటించారు. అయితే ఆ చెట్లు కాస్త భారీ వృక్షాలుగా మారిన అనంతరం ఆర్డిఎస్ఎస్ ద్వారా విద్యుత్తు లైను ఏర్పాటు కోసం నరికి వేస్తున్నారు. కోనాం నుండి సిరిజం వరకు 120 చెట్లను నరికి వేయగా అవి అక్రమార్కుల జేబులో కాసులు నిండిపోగా తాజాగా సిరిజ నుండి అప్పలరాజు పురం వైపు ఉన్న చెట్లను కాస్త నరికి వేస్తున్నారు. చెట్లు నరికిన వెంటనే ట్రాక్టర్ల ద్వారా తరలించకపోతున్నారు. అయితే ఈ చెట్లను విద్యుత్ శాఖ సిబ్బంది కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో నరికి వేయగా ఆ చెట్లను ఎవరు తరలించకపోతున్నారు ఎందుకు తరలించకపోతున్నారు అనే విషయాన్ని అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఒక్కొక్క మొక్క నాటి సంరక్షించేందుకు కుమారు 350 రూపాయలు వెచ్చించినట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ లెక్కన ఎన్ని లక్షల రూపాయలు వృధాగా పోతున్నాయో అంత చిక్కడం లేదు. ఈ విషయమై విద్యుత్ కాంట్రాక్టర్ను విలేకరుల ప్రశ్నించగా చెట్లను నరికి వేస్తున్నామని అవి ఎవరు తరలించకపోతున్నారో తెలియదని చెప్పడం గమనార్హం. అయితే ఇదే విషయాన్ని విద్యుత్ శాఖ చీడికాడ మండల అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ వెంకట్రావు వద్ద విలేకరులు ప్రస్తావించగా చెట్లను తొలగించడమే తమకు తెలుసని అవి ఎవరు తరలించకపోతున్నారో ఎందుకు తరలించబోతున్నారు తెలియదని చెప్పడం విశేషం. ఈ సమస్యపై అటవీశాఖ అధికారులను సంప్రదించేందుకు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించకపోవడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ నిధులు వెచ్చించి నాటిన పచ్చదనాన్ని విద్యుత్ శాఖ నరికి వేయగా వాటిని అక్రమంగా తరలించకపోయి విక్రయించి జేబులు నింపుకున్న సంఘటనపై అధికారులు విచారించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.



# 150 సంవత్సరాలు పూర్తయిన వందేమాతర గీతం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి భారతదేశ జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాళ్లపూడి మాంటిసోరి స్కూల్లో 150 ఆకృతుల తో విద్యార్థులు ప్రదర్శన చేశారు విద్యార్థులను 150వ ఆకృతి ప్రదర్శించిన విద్యార్థులు విద్యార్థులను స్కూల్ యాజమాన్యాన్ని గ్రామస్తులు తల్లిదండ్రులు పలువురు అభినందించారు . సందర్భంగా మాంటిసోరి స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7వ తేదీన మొదట సంస్కృతం మరియు కొంత బాంగ్లా భాషలో రచించారు. ఇది 1882 లో పబ్లిష్ చేయబడిన ఆయన రాసిన 'ఆనందమఠ్' నవలలో భాగం. "వందే మాతరం" అంటే "ఓ తల్లీ! నీకు నమస్కారాలు" అని అర్థం. ఈ గీతం మాతృభూమిని పూజించే భావనను ప్రతిబింబిస్తుంది.భారత స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం రణన్నినాదంగా మారి, దేశభక్తిని, జాతీయ భావాన్ని ప్రజలలో పెంపొందించింది. లక్షలాది మంది భారతీయులను ఉద్యమం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషించింది. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి సంగీతం కూర్చి, 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటిసారిగా ఆలపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గీతంలోని మొదటి రెండు పద్యాలను అధికారిక జాతీయ గేయంగా స్వీకరించింది.'జనగణమన' జాతీయ గీతంతో సమానమైన హోదాను, గౌరవాన్ని పొందింది. ఇది మన దేశంలోని వివిధ భాషలు, సంస్కృతులు గల ప్రజలందరినీ ఐక్యం చేసే జాతీయ ఐక్యతకు చిహ్నం. ఈ పాట ద్వారా బంకించంద్ర ఛటర్జీ తమ మాతృభూమిని ప్రేమించి, గౌరవించమని భారతీయులకు సందేశం ఇచ్చారు.




## పిఆర్టీయు మండల నూతన కార్యవర్గంఎన్నిక

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అప్పలరాజు.

**డుంబ్రిగుడ.నీలగిరి వార్త ప్రతినిధి**

పిఆర్టీయు ఎన్నికలు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అప్పలరాజు అధ్యక్షతన రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రమేష్ పరిశీలకుడుగా ఎన్నికలను ఏకగ్రీవంగా ఏకగ్రీవంగా నిర్వహించడం జరిగాయని అప్పలరాజు తెలిపారు.కమిటీ సభ్యులు:-గౌరవ అధ్యక్షులు టీ. మోహనరావు ఎంపిపిఎస్. పింపల గూడ అధ్యక్ష లుగా ఏ. చిన్నబాబు,ఎంపిపిఎస్, కుసుమగుడ ప్రధానకార్యదర్శిగా జె. పొల్లన్న, ఎంపిపిఎస్, సున్నంమెట్ట అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్.రాజు, ఎంపిపిఎస్, చెలిమేరవలస ఉపాధ్యక్షులుగా కె. నాగేశ్వరావు ఎంపిపిఎస్, కోరంజుగుడమహిళా అధ్యక్షురాలుగా ఎస్. మహాలక్ష్మి ఎంపిపిఎస్, గత్తరజిల్ల ,మహిళా కార్యదర్సులుగా పి. సరోజిని, ఎంపిపిఎస్,డుంబ్రిగుడ జి. మల్లేశ్వరి ఎంపిపిఎస్, కిల్లోగూడ మండల కార్యదర్సులుగా పి. సింహాద్రి, తూటంగి, పి. సింహాచలం జోడిగూడ,సిపిఎస్ మండల అధ్యక్షులుగా కె. కృష్ణ, మాలివలస,ట్రజరర్ గా ఆర్.కామరాజు, అమలగూడ,ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అప్పలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ 2011కు ముందు నియమితులైన ఉపాధ్యాయులును టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు.



## అక్రమ ఇసుక తరలింపుపై తాసిల్దార్ ఉక్కుపాదం.

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీల వాహనదారులపై స్థానిక తాసిల్దార్ త్రివేణి ఉక్కుపాదం వేశారు. ఇక్కడి మండలం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మూడు లారీలనుండి ఇటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకత చేస్తున్న మూడు లారీలను పట్టుకుని తహసిల్దార్ కార్యలయలనికి తరలించారు. వాటికి ఫైన్ విధించి డ్రైవర్లకు హెచ్చరించారు. మూడు లారీలకు రూ 15 వేల రూపాయిలు ఒక్కక వాటికి రూ ఐదు వేల రూపాయిలు ఫైన్ విధించినట్లు తహసిల్దార్ తెలిపారు. మండలంలో అనేక ఇసుక రీచ్లు ఉన్నయని అందులో ముఖ్యంగా గోరాపూర్ ఇసుక రీచ్ నుంచి, అధికంగా లారీలలో ఇసుక అరకులోయ మండలంలో తరలిపోతుందని అన్నారు. మండలంలోని గృహనిర్మాణలు చేస్తున్న గిరిజన లబ్దిదారులకు ఇసుక అందడం లేదని ఆమె అన్నారు. పక్క మండలలో ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తు దర్జాగా లక్షలధి రూపాయిలు లారీ ఓనర్లు ఆర్జిస్తున్నారని ఆమె అన్నారు. ఇక పై పక్క మండలలో లారీలు డుంబ్రిగుడ మండలం నుంచి అక్రమంగా ఇసుక తరలిసే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.




## హౌసింగ్ సమస్యలు పరిష్కరించాలి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

పీఎం జన్మన్ హౌసింగ్ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నేత డిమాండ్ చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్టుమండలం, వన గుమ్మ గ్రామంలో, వన గుమ్మ రంగబయలు పంచాయతీ పరిధిలోగల పీఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారుల తో, గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు, కె శంకర్ రావు , మాట్లాడడం జరిగింది పీఎం జన్మ హౌసింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని, ఈనెల10 న సోమవారం పీఎం జన్మన్ హౌసింగ్ బకాయిలు చెల్లించాలని, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ముంచింగి పుట్టు మండల స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నందు, ధర్నా ను జరుగుతుందని, ప్రతి పీఎం జన్మన్ లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి, ఎస్ చండల్ పి జై రామ్ జి చైతన్ పి భీమన్న పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో రజకుల వీధిలో శ్రీ ఈదమ్మ రజక సేవ సంఘం రజక భవనం నిర్మాణం కు శుక్రవారం రజకులు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప వాస్తవ్యులు బిసి అధ్యయన కమిటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కేతు గుంట్ల సుబ్బారాయుడు .కొండపల్లి రామకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కూటమ నాయకులు చౌటుపల్లి సాంబశివ పీకే రంగారావు . పొట్రు సిద్దు . కోమటి కృష్ణంరాజు . ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ . పెరుగు పోతురాజు . డివిఎన్ఎల్ ప్రసాద్ ఏఎంసి డైరెక్టర్ . కొప్పాక విజయ్ కుమార్ .పాండవ సైన్యం. శ్రీ ఈదమ్మరజక సేవ సంఘం.ప్రెసిడెంట్ -మడిచర్ల నాగ వీరభద్ర వైస్ ప్రెసిడెంట్ -మావుడూరి రాజుసెక్రెటరీ -టేకు గణేష్ మరియు. జంపా సత్యనారాయణ .జంపారామదాసు జంపా దుర్గారావు . కమిటీ సభ్యులు. పాల్గొన్నారు



# "వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించడం మన బాధ్యత"

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు పి ఎం ఎం ఎం ఎం పాఠశాలలో శుక్రవారం వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని 800 వందల మంది విద్యార్థులతో కొవ్వూరు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గేయ ఆలాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా శాసనసభ్యులు కూటమి నాయకులు "వందేమాతరం" జాతీయ గీత రచయిత బంకించంద్ర ఛటోపాధ్యాయ్ చిత్రపటానికి దండ వేసి నివాళులర్పించిన అర్పించారు. విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని పాడారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ బంకిం చంద్ర ఛటోపాధ్యాయ్ రచించిన "వందేమాతరం" గీతనేటితో 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు దేశ వ్యాప్తగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆనాడు స్వరాజ్య స్థాపనకు స్వాతంత్ర సమరయోధులదరూ వందేమాతరం గీతాలాపన చేసారు "వందేమాతరం కేవలం గీతం కాదు, భారతీయుల అస్మిత, గౌరవం, అభిమానం, ఏకత్వానికి ప్రతీక అన్నారు. ప్రతి ఒక్కరు ఈ పవిత్ర గీతాన్ని ఆలపిస్తూ స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరించుకోవాలనీ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి సూరపనేని చిన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర బి ముత్యాలరావు పి మురళీకృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## వందేమాతరం గేయం 150 ఏళ్ల స్ఫూర్తి, భావి తరాలకు మార్గదర్శి మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మున్సిపల్ కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం వందేమాతరం గేయ ఆలాపన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఐసిడిఎస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో కలిసి వందేమాతరం కార్యక్రమం జరిగింది వందేమాతరం గీతం యువత, విద్యార్థులు మరియు ప్రజల్లో దేశభక్తి, ఏకత్వం, త్యాగస్ఫూర్తిని నింపే ప్రధానతను వివరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ, "వందేమాతరం కేవలం గీతం కాదు, భారతీయుల అస్మిత, గౌరవం, అభిమానం, ఏకత్వానికి ప్రతీక అన్నారు. ప్రతి ఒక్కరు ఈ పవిత్ర గీతాన్ని ఆలపిస్తూ స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరించుకోవాలనీ, అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి కమిషనర్ . కె. సుమంత్, ఐసిడిఎస్ సిడిపిఓ నాగలక్ష్మి సూపర్ వైజర్, ఐసిడిఎస్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మునిసిపల్ స్టాఫ్, వార్డ్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు




## సీఎం చంద్రబాబు కి కుమారుడు వివాహానికి ఆహ్వానం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు కొవ్వూరు నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ తన కుమారుడి వివాహానికి హాజరు అవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడుని ఆహ్వాని ంచా రు. ఈనెల 13 వ తేదీన కాకినాడ లో తన కుమారుని వివాహానికి మరియు కొవ్వూరు లోని సంస్కృత పాఠశాలలో జరిగే వివాహ రీసెప్షన్ కు రావాలని విజయవాడ లో సీఎంఓ కార్యాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి కంఠమణి రామకృష్ణ ఆహ్వానించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ లో సూర్యదేవర గార్డెన్స్ లో శంబిపూర్ నివాసులు అర్కల జీతయ్య ముదిరాజ్ కుమార్తె మరియు నర్సింగ్ రావు గార్డెన్స్ లో మల్లంపేట్ నివాసులు మాలా స్వామి గారి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం మల్లంపేటలోని నూతనంగా ఏర్పాటు చేసిన కోకా డిలైట్స్ బేకరీని వారు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, శామీర్ పేట్ హనుమంత్ రావు, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, మరియు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్న రహదారులు నరకానికి ఆనవాళ్లు

**ప్రధాన రహదారుల్లో గాతలు, గోతులతో తరచూ పలు ప్రమాదాలు.**

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం నియోజక వర్గంలో రోలు గుంట నుండి గంధవరం వరకు, వెంకన్న పాలెం నుండి ఆరిపాక వరకు ప్రధాన రహదారులన్నీ గోతులు మయంగా తయారై తరచూ పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. తరచూ ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రయాణించే రహదారులు నరకానికి ఆనవాళ్లుగా మారాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. నియోజకవర్గంలో అధ్వాన్న రోడ్లు, పడిపోయిన, పడిపోతున్న వంతెనలు, కాజ్ వేల అభివృద్ధి అధికార కూటమి పాలకులకు, స్థానిక ఎమ్మెల్యే కు, అధికారులకు పట్టని అంశంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధ్వాన్న రహదారులపై న్యాయవాదులు, ప్రజా సంఘాలు కోర్టుకెక్కినను అధికారులు, కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే కె. ఎస్.ఎన్.ఎస్.రాజుకు చీమకుట్టినట్టు కూడా లేదని ప్రజా సంఘాలు, రహదారి అభివృద్ధి పోరాట సంఘాలు వారు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో విజయ రామరాజుపేట వద్ద తాచేరు నదిపై వంతెన కూలగా రెండు నిండు ప్రాణాలు బలి తీసుకొన్న అనంతరం నిర్మించిన కాజ్ వే నెల రోజులు కూడా పూర్తి కాకముందే నాసిరకం పనులు, కాంట్రాక్టర్, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వెరసి మెంతా తుఫానుకు మరోమారు తెగిపడింది. వడ్డాది నుండి రోలుగుంట వరకు ప్రధాన రహదారిలో ఏర్పడ్డ గోతుల్లో తరచూ లారీలు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు వ్యాన్లు కూరుకుపోతూ, తరచూ ప్రమాదాలకు నిలయంగా తయారయ్యింది. గోవాడ – వెంకన్నపాలెం మధ్యలో మసీదు వద్ద బి ఎన్ రోడ్డులో భారీ గోతులు ఏర్పడిన కారణంగా తరచూ వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కూలిపోయిన వడ్డాది నర్సీపట్నం రహదారిలో పెద్దేరు నదిపై ప్రధాన వంతెన, రెండు ఏళ్ల క్రితం



తాచేరు నదిపై విజయరామరాజు పేట వద్ద ప్రధాన వంతెన కూలిపోయినను ఎన్నికల ముందు కల్ల కబుర్లు చెప్పిన టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకులు ఎన్నికల్లో గెలిచిన తర్వాత అధ్వాన్న రహదారుల పరిస్థితులు మరిచి పోయారు. గతంలో ప్రతిపక్షంలో ఉండే కూటమి నాయకులు ప్రధాన రహదారుల దుస్థితిపై దుమ్మెత్తి పోసేవారు. ఒడ్డు దాటాక తెప్ప తగలేసిన చందంగాకూటమి ప్రభుత్వం రహదారులు, అభివృద్ధి మరచి పోయిందని గ్రామస్తులు ప్రజా సంఘాలు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు తక్షణమే అధ్వాన్న రహదారులు, కూలిన వంతెనలను పునర్నిర్మించకుంటే మరో ప్రజా పోరాటం తప్పదని కూటమి నేతలకు కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి అప్పలరాజు, సంఘాలు సవాల్ విసిరారు.

# నారాయణ స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో మూడు డాబాల వీధిలో నారాయణ స్కూల్ నందు శుక్రవారం జరిగిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్ ను ఘనంగా నిర్వహించినట్లు నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ ఎం రాం బాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతి పిల్లలు ఫస్ట్ టర్మ్ లో వారు నేర్చుకున్న రైటింగ్, రీడింగ్, రైమ్స్ అండ్ మాథ్స్ విత్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో పేరెంట్స్ కి వివరిస్తూ వారు నేర్చుకున్న స్కిల్స్ ను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు వారి పిల్లలు ప్రదర్శించిన ప్రతిభా పాట వాలను చూసి ఆనంద భరితులయ్యారు ఇంటి దగ్గర మాటలు కూడా సరిగా రాని వారి పిల్లలు ఈ విధమైన ప్రతిభ కనబరచిన తీరుకు ముగ్ధులైనారు . వినూత్న ప్రయోగాలతో నిరంతరం తమ పిల్లల సృజనాత్మకను పెంచే విధంగా ప్రోత్సహిస్తున్న మేనేజ్మెంట్ను అధ్యాపకులను తల్లిదండ్రులు కొనియాడారు కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన ఆర్ అండ్ డి హెడ్ మారియా మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవని , అదే నారాయణ విజయమని తెలియజెప్పారు. ఆర్ ఐ సురేష్ మాట్లాడుతూ నారాయణ విధివిధానాలను తల్లిదండ్రులకు కూలంకుషంగా విశదీకరించారు. పిల్లల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి మంచి కార్యక్రమాలు మేనేజ్మెంట్ సూచనల ప్రకారం నిర్వహిస్తున్నందుకు ఉపాధ్యాయులను



అభినందించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కో ఆర్డినేటర్ ప్రదేపిక మాట్లాడుతూ సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు , సక్రమంగా నిర్వహించిన స్టాఫ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధారాణి ఏవో రాజేష్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ నవ్య ఝాన్సీ, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా కాంగ్రెస్ నేతలు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్యంగా తీసుకుని రెహ్మత్ నగర్‌లో ఇంటింటికి కలసి పత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు వందేమాతర గీతాలాపన

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

150 వ వసంతం సందర్భంగా శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు వందేమాతర గీతాలాపన నిర్వహించడం జరిగింది.కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం డివిజన్ నందు కల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు స్కూల్ ఛైర్మన్ మరియు ఫౌండర్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యం లో 150 వ వసంతం సందర్భం గా వందేమాతర గీతాలాపన ఘనం గా జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శ్రీ బంకించంద్ర ఛటర్జీ గారు 1875 నవంబరు 7న రచించారు అని అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణనినాదంగా ఉపయోగపడింది అని,స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయ గేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది అని చిన్నారులకు వివరించారు.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి. గ్లోరి విల్సన్, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో రైతు సేవ కేంద్రంలో లో ధాన్యం కొనుకోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించిన కూటమి నాయకులు ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రైతులు దళారి నమ్మి మోసపోవద్దని ధాన్యాన్ని రైతు కేంద్రాల్లో అమ్మాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్స్, జనసేన నాయకులు చెవ్వూరి బంగారాజు బీజేపీ నాయకులు వెలుగుబంటి బాలకృష్ణ , ఏఎంసి డైరెక్టర్స్ కవల రామాంజినేయులు , రేగాడమిల్లి నాగ లక్ష్మి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ కూచిపూడి గణపతి,వెలుగుబంటి నరసయ్య వెలుగుబంటి వాసుగారు, చెవ్వూరి రాము కూటమి నాయకులు, ఆర్ ఎస్ కె సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



## రీ సర్వే గ్రామసభ

**కొవ్వూరు నీలగిరి వర్క్ ప్రతినిధి**

తాళ్లపూడి మండల కేంద్ర మైన తాళ్లపూడి లో శివారు వీరభద్రపురం కుక్కునూరు రెవెన్యూ విలేజీల్లో చేపట్టిన రీ సర్వే పూర్తి అయిన సందర్భం లో రైతులు కు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు చెప్పవచ్చని, తహసీల్దార్ లక్ష్మి లావణ్య వెల్లడించారు. ఈ మేరకు సచివాలయం..2 వద్ద రైతులతో సమావేశం చేపట్టారు. ఈ కార్యక్రమం లో మండల స్థాయి అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

